# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక న్యూస్

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రాంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

అసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 బుధవారం 06 నవంబర్ 2024

Digital Edition




## కులగణనలో తెలంగాణ దేశానికే రోల్ మోడల్

ప్రజా గొంతుక డెస్క్ కులగణనలో తెలంగాణ దేశానికే రోల్ మోడల్ అని రాహుల్ గాంధీ అన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ సర్వే పట్ల చాలా సంతోషంగా ఉందన్నారు. బోయినపల్లిలోని ఐడియాలజీ సెంటర్లో మేధావులు, బీసీ సంఘాలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. దేశంలో కుల వివక్ష ఉన్న మాట వాస్తవమేనన్నారు. ప్రపంచంలోని ఇతర దేశాల కంటే భారత్‌లో కుల వివక్ష ఎక్కువగా ఉందని అన్నారు.దేశం ఆర్థికంగా బలంగా ఎదగాలంటే కుల వివక్ష ఉండకూడదని రాహుల్ గాంధీ అన్నారు. జాతీయ స్థాయిలో కుల గణన చేపడతామని పార్లమెంట్ సాక్షిగా చెప్పిటన్టు గుర్తు చేశారు. వాస్తవాలు బయటకు రాకూడదనుకునే వారే కుల గణనను అడ్డుకుంటారంటూ కీలక వ్యాఖ్యలు చేశారు.

## పవన్ కళ్యాణ్ కాపులకు పెద్దన్నఏమో.. మాకు కాదు



ప్రజా గొంతుక డెస్క్ ఏపీలోశాంతిభద్రతలుపూర్తిగా క్షీణించాయని,హెూంమంత్రిగా అనిత పూర్తిగావిఫలమయ్యారంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పవన్ కల్యాణ్ నోటి నుంచి ఆ తరహా వ్యాఖ్యలు రావడం దురదృష్టకరమంటూనే, మాదిగ మహిళ అనితను అవమానించినట్లే కదా అంటూ మండిపడ్డారు. ఈ విషయాన్ని తాము దృష్టిలో పెట్టుకుంటామని పవన్ను హెచ్చరించారు మంద కృష్ణ మాదిగ.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో భేటీ అనంతరం మంద కృష్ణ మాదిగ మీడియాతో మాట్లాడారు. 'ఇదే విధంగా పవన్ కళ్యాణ్ తన శాఖ సరిగా చేయలేదని ఇంకో మంత్రి అంటే ఎలా వుంటుంది. పవన్ కళ్యాణ్ కాపులకు పెద్దన్నఏమో.. మాకు కాదు. జనసేనకు కేటాయించిన బిసీ, ఎస్సీ, ఎస్టీలకు ఇంకో సీటు ఎందుకు ఇవ్వలేదు. జనసేన అందరి పార్టీనా కాదా?, కమ్మ కాపులే కాదు అందరూ జనసేనకు ఓట్లేశారు.రిజర్వేషన్ మూడు సీట్లు మాలలకు ఇచ్చారు. పవన్ కల్యాన్ను నీ శాఖను నేను తీసుకుంటానని మరొక మంత్రి అంటే ఎలా వుంటుంది. ఎన్నికల సమయంలోనే పవన్ పట్ల మేము మా అసంతృప్తిని వ్యక్తం చేశాం.

## డ్రైవర్లకు మద్దతుగా ఆటో ఎక్కిన కేటీఆర్



ప్రజా గొంతుక డెస్క్ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆటలో ప్రయాణించారు. ఉదయం నుండి హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద ఆటో డ్రైవర్ల మహా ధర్నా కొనసాగుతోంది. ఈ క్రమంలోనే కేటీఆర్ మొదట నందినగర్‌లోని తన నివాసం నుంచి కారులో బయలుదేరారు. ఆ తర్వాత కొందరు సీనియర్ నాయకులతో కలిసి ఆటో ఎక్కిన కేటీఆర్ మహాధర్నా వద్దకు చేరుకున్నారు. ఆటో డ్రైవర్‌తో కేటీఆర్ కాసేపు ముచ్చటించారు. ఆయన ఆటోలో కూర్చొని వెళుతుండగా కొంతమంది కార్యకర్తలు, అభిమానులు ఆయనతో సెల్ఫీ తీసుకోవడానికి పోటీపడ్డారు. ఉచిత బస్సు పథకం కారణంగా నష్టపోతున్న ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద ఆటో డ్రైవర్లు మహాధర్నా నిర్వహిస్తున్నారు. ఆటో, ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ జేఏసీ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహిస్తున్నారు. మహాలక్ష్మి స్కీంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం నేపథ్యంలో ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ.12 వేలు ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. దీనిని వెంటనే అమలు చేయాలని డ్రైవర్లు డిమాండ్ చేస్తున్నారు. ఆటో, రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు. యాప్‌లతో అనుమతి లేకుండా నడుస్తున్న టూ వీలర్లను నిషేధించాలని కోరుతున్నారు. ప్రమాద బీమాను రూ.10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు.గ్రేటర్ హైదరాబాద్ నగర వ్యాప్తంగా దాదాపు 2లక్షల మంది ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. మహాలక్ష్మీ స్కీమ్ కు ముందు యావరేజ్ గా రూ.1000 సంపాదన ఉంటే.. ఇప్పుడు రూ.500 కూడా సరిగ్గా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఏడాదికి రూ.12వేలు ఇస్తామని హామి ఇచ్చింది. కానీ అది అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఆటో, రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు.

## డిప్యూటీ సీఎం వ్యాఖ్యలపై స్పందించిన హెూంమంత్రి





ప్రజా గొంతుక డెస్క్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిన్న రాష్ట్రంలో జరుగుతున్న అత్యాచారాలు , నేరాల పట్ల హెూం శాఖా కు సీరియస్ గా వార్నింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే. శాంతిభద్రతలు అదుపులో లేకుంటే, అవసరమైతే హెూంమంత్రి పదవిని కూడా తాను తీసుకోవడానికి వెనుకాడనని స్పష్టం చేశారు. అయితే ఈ వ్యా ఖ్యలపై హెూంమంత్రి అనిత స్పందించారు. ఆంధ్రప్రదేశ్ లో జరుగుతున్న నేరాల విషయంలో అందరమూ బాధపడుతున్నామని హెూంమంత్రి అనిత పేర్కొన్నారు. పవన్ కల్యాణ్ బయటపడ్డారు.. మేం పడలేదు.. అంతే తేడా అని చెప్పారు. ఆయనతో క్లారిటీగా మాట్లాడానని, సోమవారం పవన్ మాట్లాడిన మాటలను పాజిటివ్ గా తీసుకుంటానని చెప్పారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ను పకడ్బందీగా అమలు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ మేరకు అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లా పోలీసు ఉన్నతాధికారులతో జరిగిన సమీక్షలో మహిళలపై అఘాయిత్యాలు, గంజాయి వంటి అంశాలపై చర్చించినట్లు హెూంమంత్రి అనిత తెలిపారు. నేరాలను నియంత్రించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష జరిపామన్నారు.సత్యసాయి జిల్లాలో గ్యాంగ్ రేప్ జరగడం బాధాకరమని హెూంమంత్రి అనిత వ్యాఖ్యానించారు. గతంలో రాజకీయంగా నేరాలు ప్రోత్సహించడమే ఇప్పుడీ పరిస్థితికి కారణమని ఆవేదన వ్యక్తం చేశారు. నేరస్థులకు వెంటనే శిక్షలు విధించి, అమలు చేయడానికి ప్రత్యేక న్యాయస్థానాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ విషయంపై సీఎం చంద్రబాబుతో మాట్లాడతానని అనిత చెప్పారు. సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. జగన్ కు భావప్రకటన స్వేచ్ఛ ఇప్పుడు గుర్తుకు వచ్చినట్లుంది.. గత ప్రభుత్వ హయాంలోనూ పోలీసులు ఇబ్బంది పడ్డ విషయం మాత్రం గుర్తులేదని హెూంమంత్రి అనిత వ్యాఖ్యానించారు.

## హెూం మంత్రి కాకపోతే సీఎం అవ్వు



ప్రజా గొంతుక డెస్క్ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ మాజీ మంత్రి అంబటి రాంబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఉప ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు, ఏపీలో పోలీస్ వ్యవస్థ తీరును అద్దం పట్టేలా ఉన్నాయన్నారు. పోలీసు వ్యవస్థ, హెూం శాఖపై డిప్యూటీ సీఎం వ్యాఖ్యలు చేశారని.. ఈరోజు స్వయంగా డిప్యూటీ సీఎం హెూంశాఖ విఫలమైందని చెప్పారన్నారు. బయటికి వెళ్తే మమ్మల్ని ప్రజలు తిడుతున్నారని, డీజీపీకి డిప్యూటీ సీఎం చెప్పుకుంటున్నారన్నారు. లా అండ్ ఆర్డర్ సరిగా లేదని డిప్యూటీ సీఎం చెబుతున్నారని.. ఈ విషయం మేము రెండు నెలల క్రితమే చెప్పామన్నారు.

## వైసీపీ పాపం.. కూటమి శాపం..



ప్రజా గొంతుక డెస్క్ వైసీపీ చేసింది పాపం అయితే.. రాష్ట్ర ప్రజలకు కూటమి సర్కార్ పెడుతున్నది శాపం అని పేర్కొన్నారు వైఎస్ షర్మిల. తాజాగా (ఎక్స్) ట్విట్టర్ వేదికగా స్పందించారు. విద్యుత్ ఛార్జీలపై గత ప్రభుత్వం చేసిన పాపాలకు ప్రాయశ్చిత్తం చేయాల్సింది పోయి.. ఆ పాపపు పరిహారాన్ని ప్రజల నెత్తినే మోపుతోంది ఇప్పటి కూటమి సర్కార్. రూ.18వేల కోట్ల సర్దుబాటు ఛార్జీలు వసూళ్ళ విషయంలో .. మా తప్పేం లేదని, మాకసలు సంబంధమే లేదని, భారం మాది కాదని, ప్రజల మీదే ఆ మొత్తాన్ని మోపుతున్నారు. సర్దుబాటు కాదు ఇది.. ప్రజలకు "సర్దుపోటు" కూటమి సర్కారు ప్రజలకు ఇచ్చిన భారీ కరెంటు షాక్ అంటూ వైఎస్ షర్మిల ట్వీట్ చేసింది.గత ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాలతో ప్రజలకు ఏం సంబంధం ? ఎక్కువ ధరకు విద్యుత్ కొనుగోలు చేస్తే పడే అదనపు భారం ప్రజల నెత్తిన మోపుతారా ? 5 ఏళ్లలో వైసీపీ భారం రూ.35వేల కోట్లు.. 5 నెలల్లో కూటమి భారం రూ.18 వేల కోట్లా? వైసీపీకి మీకు ఏంటి తేడా ? వైసీపీ 9సార్లు ఛార్జీలు పెంచిందని, కూటమి అధికారంలో కొస్తే ఒక్క రూపాయి కూడా ఛార్జీలు పెంచమని, అవసరం అయితే 30 శాతం తగ్గించేలా చూస్తాం అని ఎన్నికల్లో హామీ ఇచ్చారు.

# పురావస్తు శాఖ నిధి వెలికితీత

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



మన దేశంలో పురావస్తు శాస్త్రవేత్తలు, చరిత్రకారులు ఎల్లప్పుడూ ఏదో ఒకదానిపై పరిశోధనలు చేస్తూనే ఉంటారు. పురాతన కట్టడాలు, ఆలయాలకు సంబంధించిన రహస్యాలు, నిధి నిక్షేపాలకు సంబంధించిన ఆనవాళ్ల కోసం నిరంతర గాలింపు కొనసాగిస్తూ ఉంటారు. శాస్త్రవేత్తల పరిశోధనలో అనే సార్లు విలువైన వస్తువులు, ఎన్నో చరిత్ర ఆనవాళ్లను వెలికితీశారు. అయితే, ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ వీడియోలో పురావస్తు శాస్త్రవేత్తలకు ఊహించని నిధి దొరికింది. కానీ, ఆ నిధిని దక్కించుకోవాలంటే ప్రాణాలను పణంగా పెట్టాల్సిన పరిస్థితి ఎదురైంది. పూర్తి వివరాల్లోకి వెళితే%ా%సోసల్ మీడియా ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ వైరల్ వీడియో షేర్ చేయబడింది. వీడియోలో ఒక వ్యక్తి పురాతన వస్తువును తవ్వితీస్తున్నాడు.ఓ వ్యక్తి గడ్డపారతో భూమిని తవ్వడంతో వీడియో ప్రారంభమవుతుంది. అతను తవ్వడం పూర్తి చేస్తున్నప్పుడు అక్కడ ఒక పెద్ద పురాతన కుండ కనిపించింది. మట్టితో కప్పబడి ఉన్న ఆ కుండ నోటిపై తుప్పు పట్టిన మెటల్ ప్లేట్ ఏర్పాటు చేసి ఉంది. అది ఓపెన్ చేసి చూడా వారికి ఊహించని సీన్ ఎదురైంది.తవ్వకాల్లో బయటపడ్డ పాత కుండను వారు బయటకు తీసి ఓపెన్ చేసే ప్రయత్నం చేశారు.తుప్పు పట్టి ఉన్న ఆ కుండ మూతను తెరిచి చూడగానే లోపల కనిపించిన దృశ్యం వారి పోగొట్టేలా చేసింది. ఆ కుండలో పాములు, కప్పలు నిండివున్నాయి. అవన్నీ ఆ కుండలోని నిధిని రక్షిస్తున్నట్టుగా ఉన్నాయి. ఇక వారు ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఎలాగోలా వాటిని తీసి పక్కకు విసిరేశారు..అప్పుడు ఆ కుండ లోపల వారికి కళ్లు బైర్లు కమ్మే నిధి కనిపించింది. బంగారు హారం, పాత వస్త్రం ఒకటి కనిపించింది. దానిని బయటకు తీసివేయగా.లోపల చాలా చిన్న చిన్నవి బంగారు నాణేలు కనిపించాయి.

# సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం లక్డారం గ్రామంలో నిర్వహించిన

# బచావో లక్డారం

ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 05




లకుడారం గ్రామంలో క్వారీల వల్ల ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులకు మరో శాపం డంప్ యాడున్నంటూ ముందుకు వస్తున్న డంప్యాడ్ సమస్య మా సమస్యలు తీరేది ఎలా అని మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ముందు మొరపెట్టుకున్న లక్డారం గ్రామస్తులు లకడారం గ్రామ సంరక్షణ కోసం రక్షణ కోసం మన పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు ఆహ్వానించడం జరిగింది వారు మన జిల్లా అధ్యక్షురాలు శ్రీ గోదావరి అంజిరెడ్డి పిలుపుమేరకు మేరకు అదేవిధంగా పటాన్చెరు మండల అధ్యక్షుడు కావలి వీరేశం పిలుపుమేరకు లక్డారం గ్రామం విజిట్ చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సమస్యలు విన్నవించిన గ్రామస్తులు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎడ్ల రమేష్ గారు దేవేందర్ గౌడ్ గారు జిల్లా నాయకులు రాజశేఖర్ రెడ్డి రాజారెడ్డి గడ్డ పుణ్యవతి మండల ప్రధాన కార్యదర్శిలు సుధాకర్ రెడ్డి ఉపాధ్యక్షులు మల్లేశం యాదవ్ ధనంజయ గౌడ్ మోర్చా అధ్యక్షులు కూతురు రవీందర్ ప్రవీణ్ రెడ్డి పటాన్చెరు మండల అధ్యక్షుడు కావలి వీరేశం పాండు యాదవ్ జంగయ్య సాగర్ కృష్ణారెడ్డి గోపాల్ నర్సింహులు సత్యనారాయణ శ్రీకాంత్ మల్లేశం గొల్ల శ్రీనివాస్ మధుర వెంకటేష్ శ్రీనివాస్ మహిళా మోర్చా నాయకురాలు రాధిక తదితరులు పాల్గొనడం జరిగింది

## కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగాఉంటా

# ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 05కుల్చారం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ప్రజలకు




ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి అన్నారు కుల్చారం గ్రామానికి చెందిన శేఖర్ గత మూడు నెలల క్రితం ప్రమాదవశాత్తూ భవనం పై నుండి కిందపడి మృతి చెందడం జరిగింది మృతునికి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి వుండటం వలన రెండు లక్షల ఇన్సూరెన్స్ చెక్కు మంజూ రైంది కాక బీ ఆర్ ఎస్ పార్టీ మెంబర్షిప్ ఇన్సూరెన్స్ కు నామినీగా భార్య పద్మ వుండగా మృతుని భార్యకి 2,00000 లక్షల రూపాయల ఇన్సురెన్స్ చెక్కు ను ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి నర్సాపూర్ పట్టణంలోని ఆమె నివాసంలో అందించారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు కరంట్ రాజాగౌడ్ చెన్నయ్య ముదిరాజ్ గ్రామ అధ్యక్షులు ఏ ఆంజనేయులు గ్యాస్ కృష్ణ పాంద్ర వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

## పేదల ఆరోగ్యానికి భరోసా సీఎంఆంఎఫ్

# నర్సాపూర్ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి

ప్రజాగొంతుక న్యూస్ నవంబర్ 05హత్నూర మండలం దౌల్తాబాద్ కి చెందిన సన బేగం తండ్రి గౌస్ పాషా అనారోగ్య తో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన 60,000 వేల రూపాయల చెక్కును నర్సాపూర్ పట్టణ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి లబ్ధిదారులకు అందజేశారు ఈ కార్యక్రమంలో నర్సాపూర్ పట్టణ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ నయీం ఉద్దీన్ సీనియర్ నాయకులు సత్యం గౌడ్ ప్రసాద్ వినయ్ సద్దాం సలీం నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు హాజరుకావడం జరిగింది



## యువత క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి

# యువతకు మార్గనిర్దేశకుడినై

## ముందుకు నడుస్తానన్న మాదిరి పృథ్వీరాజ్

ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 05ఎంతో వైభవంగా ముగిసిన ఎం పి ఆర్ ఫ్రెండ్లీ బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలుగా నిలిచిన మురళి టీమ్ కి మరియు రన్నర్స్ అప్ గా నిలిచిన మనోహర్ టీమ్ కి మదిరి ప్రిథ్వీరాజ్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్క టీమ్ కు కూడా అభినందనలు మీ అందరి కృషి క్రీడాస్ఫూర్తి మరియు సహకారం చాలా అద్భుతం ఈ టోర్నమెంట్ లో పాల్గొన్న ప్రతి సభ్యునికి ధన్యవాదాలు



## యాదవుల సాంస్కృతికి ప్రతీక సదర్

# ఉత్సవాలు సదరు ఉత్సవాలలో నీలం మధు ముదిరాజ్

ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 05యాదవుల సాంస్కృతికి ప్రతీక సదర్ ఉత్సవాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు పటాన్చెరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మెట్టు రాజు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ ఉత్సవాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారుఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతు సదర్ ఉత్సవాలు యాదవుల ఐక్యతను జంతువుల పట్ల వారికున్న ప్రేమను వారి జీవన విధానాన్ని చాటుతాయని తెలిపారు పాడి పరిశ్రమ ద్వారా ఉపాధి పొందుతున్న యాదవ సోదరులు పశువుల సంతతి పెరగడానికి దున్నపోతులను పవిత్రంగా చూడడం ఈ సదర్ సమ్మేళన ప్రత్యేకత అన్నారుయాదవుల సాంస్కృతికి ప్రతీకఐన సదర్ వేడుకలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారిక పండగగా ప్రకటించారని గుర్తు చేశారు సదర్ ఉత్సవాల సందర్భంగ ఏర్పాటుచేసిన పులి రాజు నృత్యాలు దున్నపోతుల విన్యాసాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నాగేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి జలిగిరి దేవరాజ్ మెట్టు కృష్ణ యాదవ్ తలారి మధు రవి శ్రీనివాస్ వెంకటేశ్ యాదవ సోదరులు తదితరులు పాల్గొన్నారు



## విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు పై నవీన్ గుప్త సహకారంతో పాఠశాల నిర్మాణ పనులు.

## నవీన్ గుప్తా సహకారంతో ముస్తాబవుతున్న ప్రాథమిక పాఠశాల పాఠశాల నిర్మిస్తే వందలది మంది విద్యావంతులు

# తయారవుతారు అనేది నవీన్ గుప్త ముఖ్య ఉద్దేశం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 05:

మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నిర్మాణం మధ్యలో ఆగిపోయినందువల్ల పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల కోరిక మేరకు శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా సొంత నిధుల నుండి పాఠశాల నిర్మాణం జరుపుటకు పూనుకున్నారు. గత నెల రోజులుగా నవీన్ గుప్త పర్యవేక్షణలో జరుగుతున్న పాఠశాల నిర్మాణం పనులు ముగింపు దశకు వచ్చినాయి. ప్రాథమిక పాఠశాలను నేడు నవీన్ గుప్తా సందర్శించి పనులను పర్యవేక్షించడం జరిగింది. మరి కొన్ని రోజులలో పాఠశాల పనులు మోడల్ స్కూల్ వలె పూర్తి చేసి విద్యార్థులకు పాఠశాలను వినియోగంలోకి తేవాలని నవీన్ గుప్తా కాంట్రాక్టర్ ను ఆదేశించడం జరిగింది.మోడల్ స్కూల్ వలె సర్వాంగ సుందరంగా తయారవుతున్న పాఠశాలను చూసి విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేస్తూ నవీన్ గుప్తా కి ధన్యవాదాలు తెలియజేశారు. నేటి ఆధునిక సమాజంలో చదువు లేనిదే సంస్కారం లేదనేది ఎంత అక్షర సత్యము, విద్యార్థులు భావితరాల భవిష్యత్ కై సొంత నిధులతో పాఠశాల భవనాన నిర్మాణానికి కృషి చేస్తున్న నవీన్ గుప్తా.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వారల గణేష్,మరియు పిఎన్జి యువసేన సభ్యులు పాల్గొన్నారు.



## పటాన్చెరు చెరువులు పర్యాటక కేంద్రాలు 28.36 కోట్లరూపాయలతో పటాన్చెరు సాకీ చెరువుతిమ్మక్కచెరువు

## ముత్తంగి ఎన్నం చెరువు అభివృద్ధి సుందరీకరణఅతిత్వరలోపనుప్రారంభంపటాన్చెరుశాసన

# సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 05

పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు తిమ్మక్క చెరువు ముత్తంగి గ్రామ పరిధిలోని ఎన్నం చెరువులను 28.36 కోట్ల రూపాయలతో పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు మంగళవారం జిహెచ్ఎంసి హెచ్ఎండిఏ చెరువుల విభాగం ఉన్నతాధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి తిమ్మక్క చెరువు సాకి చెరువు ఎన్నం చెరువులను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు డివిజన్ పరిధిలో చెరువులను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని తెలిపారు ఈ నేపథ్యంలో డివిజన్ పరిధిలోని ప్రధాన చెరువులైన తిమ్మక్క చెరువు ను ఏపిఆర్ గ్రూప్ సౌజన్యంతో 3.46 కోట్ల రూపాయలతో సాకి చెరువును ఇంకార్ గ్రూప్ సౌజన్యంతో 8 కోట్ల రూపాయలతో ముత్తంగి ఎన్నం చెరువును హెచ్ఎండిఏ ద్వారా ఆరు కోట్ల 90 లక్షల రూపాయలతో అభివృద్ధి పరుస్తున్నామని తెలిపారు సాకి చెరువు కట్టపైన జిహెచ్ఎంసి చెరువుల విభాగం ద్వారా 10 కోట్ల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించబోతున్నట్లు తెలిపారు ప్రతి చెరువు కట్ట పైన సెంట్రల్ లైటింగ్ సిస్టం గ్రీనరీ వాకింగ్ ట్రాక్ పిల్లలు ఆడుకునేందుకు పార్క్ తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు అతి త్వరలో టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్ హెచ్ఎండిఏ చెరువుల విభాగం డి ఈ రామారావు జిహెచ్ఎంసి చెరువుల విభాగం డి ఈ నళిని తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి ముత్తంగి మాజీ సర్పంచ్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ నుంచి ఆంధ్రా కు మళ్లీనా అఘోరీ అలజడి.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅఘోరీఅలజడి.తెలంగాణ నుంచి ఆంధ్రా కు మళ్లింది. టోల్‌గేట్ పేమెంట్ విషయంలో గొడవ చెలరేగింది. దీంతో తనతో అసభ్యంగా ప్రవర్తించారని.. అఘోరీ నానా హంగామా చేశారు.అఘోరీ అలజడి తెలంగాణ నుంచి ఏపీకి మళ్లింది. అనకాపల్లిలోని నక్కపల్లి టోల్‌ప్లాజా దగ్గర అఘోరీ నానా హంగామా చేసింది. టోల్‌గేట్ పేమెంట్ విషయంలో అఘోరీకి.అక్కడి సిబ్బందికి మధ్య కాసేపు వాగ్వివాదం జరిగింది. కాసేపటికి పేమెంట్ లేకుండానే కారుని ముందుకు వెళ్లనిచ్చారు. టోల్‌ప్లాజా సిబ్బంది. కార్ యూటర్న్ తీసుకుని వచ్చి మళ్లీ గొడవకు దిగారు. అఘోరీ. టోల్‌ప్లాజా సిబ్బంది తనతో అసభ్యంగా ప్రవర్తించారని ఆరోపించారు.దీంతో రెండున్నర గంటలపాటు నక్కపల్లి టోల్‌ప్లాజా దగ్గర హైడ్రామా నడిచింది. టోల్‌ప్లాజాలో సీసీ ఫుటేజ్ ఇవ్వాలని అఘోరీ డిమాండ్ చేశారు.సీసీఫుటేజ్ ఇచ్చిన తర్వాత అక్కడున్నవారికి శాపనార్థాలు పెట్టారు.తనను కావాలని తాకి సారీ చెబుతున్నారని బిగ్గరగా 'మీకు చేతనైంది మీరు చెయ్యండి,నాకు చేతేనైంది నేను చేస్తా'నని అక్కడివారికి వార్నింగ్ ఇచ్చారు.



# నిరుపేదల అభివృద్ధియే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుంది

ప్రజా గొంతుక నవంబర్ 4 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండదేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రజాప్రభుత్వంలో ప్రజా ఆరోగ్యానికే అధిక ప్రాధాన్యత దేవరకొండ నియోజక వర్గంలోని ప్రజలు ప్రమాదవశాత్తు బాధపడుతూ మెరుగైనా చికిత్స కోసం ప్రవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న నిరుపేద కుటుంబాలకు చేయూతనిస్తూ, నియోజక వర్గంలోని పలు గ్రామానికి చెందిన 68 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన దాదాపు 17 లక్షల రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ప్రజారోగ్యానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, పెద్ద మొత్తంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దక్కుతుందన్నారు.నిరుపేదల అభివృద్ధియే లక్ష్యంగా అనేక సంక్షేమాలకు రూపకల్పన చేసి అమలు చేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో అనేక సంక్షేమాలు పథకాలు చేపట్టబోతున్నమని తెలిపారుసంక్షేమ పథకాలు,అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుందని,అప్లికేషన్ గడువును ఆరు నెలల నుండి సంవత్సరానికి పెంచినా ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని తెలిపారు. నియోజకవర్గంలో ప్రజలు ప్రమాదాల బారిన ఎవరైనా,తమ దృష్టికి తీసుకురావాలని, ప్రజలందరికీ సీఎంఆర్ఆఫ్ అప్లికేషన్లపై అవగాహన కల్పించాలని కార్యకర్తలకు నాయకులకు ప్రజలకు పిలుపునిచ్చారుకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మాజి ఎంపీపీ జాని యాదవ్, మాజి జడ్పీటీసీ అరుణ సురేష్ గౌడ్,బుజ్జి లచ్చిరాం నాయక్,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్,శిరందాస్ కృష్ణయ్య,మండల పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్, నాగభూషణం,బాధ్య నాయక్,రాష్ట్ర నాయకులు హన్మంతు వెంకటేష్ గౌడ్, యుగంధర్ రెడ్డి,వైస్ ఎంపీపీ కాసర్ల వేంకటేశ్వర్లు,యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ,కొండల్ యాదవ్, బాబు రామ్ నాయక్,సుభాష్ నాయక్,పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## సిద్ధార్థ కళాశాలలో పారామెడికల్ కోర్సుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:జిల్లాలో గల తెలంగాణ గవర్నమెంట్,తెలంగాణ పారామెడికల్ బోర్డు చే గుర్తింపు పొంది పది సంవత్సరాల అనుభవం ఉన్న సిద్ధార్థ పారామెడికల్ కాలేజీలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్లు తీసుకొనుటకు పారామెడికల్ బోర్డు నోటిఫికేషన్ రిలీజ్ చేసిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ తెలిపారు.ఈ కళాశాలలో మొత్తం ఆరు కోర్సులుఅందుబాటులో



ఉన్నాయని,డిఎంఎల్ టి 15,డిఎంఎస్.టి 15,డిఎఎన్ఎస్ 15,డిఎంఐటి15డిఓఏ 15డిఎంపిహెచ్ఏ (పు) 20 సీట్లు అందుబాటులో ఉన్నాయని,ఇంటర్మీడియట్ లో బైపిసి పాసైన వారికి మొదట ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు.అలాగే ఏదైనా ఇంటర్మీడియట్ పాస్ అయిన వారు కూడా అర్హులుగా అడ్మిషన్ తీసుకోవడానికి పారామెడికల్ బోర్డు అవకాశం కల్పించిందని,ఈ కోర్సులలో అడ్మిషన్లు తీసుకోవడానికి ఈ నెల 11 చివరి తేదీగా పారామెడికల్ బోర్డు ప్రకటించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ తెలిపారు.కావున జనగామ జిల్లా మరియు పరిసర ప్రాంతాలలోని పారామెడికల్ విద్యనభ్యసించుటకు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులు తమ తమ అప్లికేషన్స్ ను సిద్ధార్థ పారామెడికల్ కాలేజ్ లో అప్లికేషన్లు అందజేయాలని మరిన్ని వివరాల కోసం జగన్ ఫోన్ నెంబర్ 90101 03582 లో సంప్రదించాలని కోరారు

## నూతన ఎస్సై మధు ను మర్యాదపూర్వకంగా కలిసిన డీఎస్పీ నాయకు లు



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు.

గుర్రంపోడు మండల ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన పసుపులేటి మధును మంగళవారం ధర్మ సమాజ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మామిడి జగన్ మహారాజ్ మండల కన్వీనర్ మహేష్ మహారాజ్ రాజు యాదవ్ మండల నాయకులు పాల్గొన్నారు

## తపస్ ధర్నాకు భారీగా తరలివచ్చిన ఉపాధ్యాయులు.




మెదక్. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 05:

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఉద్యమ కార్యచరణలో భాగంగా మంగళవారం మెదక్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా భారీ ఎత్తున హాజరైన ఉపాధ్యాయులను ఉద్దేశించి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏ లను వెంటనే ప్రకటించాలని, పి ఆర్ సి రిపోర్ట్ తెప్పించుకొని 60% ఫిట్మెంట్ తో అమలు చేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, జీ ఓ 317 బాధితులకు వెంటనే న్యాయం చేయాలని, జిపిఎఫ్ పెండింగ్ బిల్లును వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జీవో 317 విషయంలో ప్రభుత్వం నియమించిన కమిటీ ఇచ్చిన నివేదికను బయటపెట్టాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా తపస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్, రాష్ట్ర బాధ్యులు దుబాషి భాస్కర్, ఆర్ వి రామారావు, తపస్ మహిళా అధ్యక్షురాలు స్వరూప రాణి, మహిళా ఉపాధ్యక్షులు మాధవి, రేఖ,సుమతి,విజయ,సంగీత,ప్రశాంత, తపస్ జిల్లా బాధ్యులు వెంకటస్వామి, చక్రవర్తి, కమ్మరి రవీందర్, నరేందర్ గౌడ్,మాధవ రెడ్డి, శ్రీధర్ రెడ్డి,కృష్ణమూర్తి,మల్లేష్,ప్రవీణ్, తపస్ అన్ని మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## కుల గణన సర్వేలో గోర్ బోలి భాషను నమోదు చేయించుకోవాలి

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర గిరిజన మోర్చ మహిళా కన్వీనర్ బానోత్ జ్యోతి నాయక్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :షేక్ షాకీర్: హైదరాబాద్:05


భారతీయ జనతా పార్టీ రాష్ట్ర గిరిజన మోర్చ మహిళా కన్వీనర్ బానోత్ జ్యోతి నాయక్ పిలుపు కుల గణన సర్వేలో గోర్ బోలి భాషను నమోదు చేయించుకోవాలి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 6 నుండి 26 వ తేదీ వరకు నిర్వహిస్తున్న సామాజిక ఆర్థిక కుల జనాభా గణాంకాలలో భాగంగా నిర్వహిస్తున్నటువంటి ఇంటింటి సర్వేలో లంబాడి గిరిజన సోదరీ సోదరీమణులకు తమ మాతృభాష అయినటువంటి గోర్బోలి భాషను నమోదు చేయించుకోవాలని భారతీయ జనతా పార్టీ బానోత్ జ్యోతి నాయక్ పిలుపునిచ్చారు. సర్వేలో సీరియల్ నెంబర్ 10 లో అందులో 4వ నెంబర్ లంబాడి బంజారా భాష( గోర్ బోలి) భాష మాట్లాడే ప్రతి ఒక్కరు కచ్చితంగా నమోదు చేయాల్సి ఉంటుందని సూచించారు. లంబాడి, బంజారా భాష గోర్ బోలినే ప్రాధాన్యతగా ఉంటదని కనుక మీ భాష గోర్ బోలి ప్రతి ఒక్కరు మీ ఇంటి దగ్గరికి వచ్చిన జనాభా గణాంకాల అధికారిని మాతృభాషగా తెలిపి రాయించుకోవాలని బానోత్ జ్యోతి నాయక్ విజ్ఞప్తి చేశారు.



## సమగ్ర కుటుంబ సర్వే కి ఎన్యుమరెటర్స్ కి ప్రజలు సహకరించాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: షేక్ షాకీర్‌బీ హాలియా: నవంబర్: 05

హాలియా పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి,కుల సర్వే సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే కోసం తేదీ.06.11.2024 నుండి మన మున్సిపాలిటీ కార్యాలయం నుండి ఎన్యుమరేటర్స్ వచ్చి ముందుగా ఒక ఇంట్లో ఎన్ని కుటుంబాలు ఉన్నాయి అని గుర్తించి డోర్ టు డోర్ స్టిక్కర్ అతికించి వెళ్తారు. అనంతరం తేదీ.09.11.2024 నుండి మీ ఇంటికి సమగ్ర కుటుంబ సర్వే కోసం వస్తారు వచ్చినప్పుడు మీరు అందుబాటులో ఉంచుకోవలసినవి ఏమిటి అనగా మీ కుటుంబ సభ్యుల ఆధార్ కార్డ్స్, రేషన్ కార్డ్ భూమి ధరణి పాసుబుక్ ఇవన్నీ అందుబాటులో ఉంచుకొని మా యొక్క ఎన్యుమరేటర్స్ కు సహకరించవలసిందిగా కోరుతున్నాను కమిషనర్ పురపాలక సంఘం హాలియా



## పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆర్థిక సాయం చేసిన నాగం వర్షిత్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:నల్లగొండ నవంబర్:05

చందనపల్లి గ్రామ బిజెపి పార్టీ సీనియర్ నాయకులు పాలడుగు బ్రహ్మయ్య తెల్లవారుజాము 1.00 గంటలకు స్వర్గస్థులు అయ్యారు. ఈరోజు వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేసినబీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు



## యుఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభల కర పత్రములు విడుదల చేయడం




ప్రజా గొంతుక నవంబర్ 5 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

దేవరకొండ నియోజకవర్గ శాసనసభ్యులు బాలు నాయక్ చేతుల మీదుగా యుఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభల కరపత్రాలను విడుదల చేయడం జరిగింది.సందర్భంగా శాసన్ సభ్యులు బాలు నాయక్ మాట్లాడుతూ విద్యార్థుల క సమస్యల కోసం యూఎస్ఎఫ్ఐ ముందుండి సమస్యల పరిష్కారం చేసే విధంగా ఉండాలని అన్నారు యుఎస్ఎఫ్ఐ జాతీయ కో కన్వీనర్ వంగూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ మొట్టమొదటి అఖిల భారత మహాసభలు 2024 డిసెంబర్ 14,15 తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయవాడ కేంద్రంలో నిర్వహించడం జరుగుతుంది. యూఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం 1984 సంవత్సరంలో ఉస్మానియా యూనివర్సిటీ పోరాటల గడ్డమీద ఏర్పడింది. అధ్యయనం ఐక్యత పోరాటం అనే నినాదంతో ముందు సాగుతోంది. దేశంలో అందరికీ సమాన విద్య అవకాశాలు కల్పించాలని విద్యారంగా అభివృద్ధికై వాటి నుంచి నేటి వరకు కృషి చేస్తూ వస్తుంది. దేశవ్యాప్తంగా విద్యారంగంలో వస్తున్న మార్పులను చర్చించి భవిష్యత్తు ఉద్యమాలు కార్చిన రూపొందించుకోవడం ఈ మహాసభ వేదిక కాబోతుంది అన్నారు కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ %ఖూఖీ×% రాష్ట్ర సహాయ కార్యదర్శి కలమూరి పరుశురాం, పట్టణ అధ్యక్షులు సౌభాన్ నేరడిగొమ్మూ మండల అధ్యక్షులు అడేపు వీరేందర్ తదితరులు పాల్గొన్నారు

## మెదక్ మున్సిపల్ నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ (మెదక్ ప్రతినిది)

మెదక్ మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ రెడ్డిని గంగా జమున తహజీబ్ సోషల్ వర్కర్ అధ్యక్షులు మొహమ్మద్ వసీం ఆధ్వర్యంలో వారి టీం ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆసిఫ్ నజీబ్ తదితరులు పాల్గొన్నారు. గారికి గంగా జమున తహజీబ్ సోషల్ వర్కర్ అధ్యక్షులు మహ్మద్ వసీం ఆధ్వర్యంలో వారి టీం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, ఆసిఫ్, నజీబ్, తదితరులు పాల్గొన్నారు.





## సభ స్థలం ఏర్పాట్లను పరిశీలించిన ప్రజాప్రతినిధులు

యాదాద్రి భువనగిరి నవంబర్ 5 ప్రజా గొంతుక ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లాలోని వలిగొండ మండలంలోని సంగెం. గ్రామంలో ఈ నెల 8వ తారీఖు నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసి పునర్జీవం కోసం పాదయాత్ర చేస్తున్న సందర్భంగా సభా స్థలమును ఏర్పాట్లను పరిశీలించారు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జిల్లా కలెక్టర్ హనుమంతరావు డిసిపి రాజేష్ చంద్ర ఏర్పాట్లు పరిశీలించారు ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు



# టోల్‌ప్లాజాలుత్వరలోకనుమరుగుకానున్నాయి?

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



దేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై ఉన్న టోల్ ప్లాజాలు త్వరలో కనుమరుగు కానున్నాయి. దేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై ఉన్న టోల్ ప్లాజాలు త్వరలో కనుమరుగు కానున్నాయి. వాటి స్థానంలో వాహనదారుల నుంచి టోల్ ఫీజును వసూలు చేసేందుకు ఫీల్డ్ ఎక్విప్‌మెంట్, సెన్సర్లతో కూడిన సరికొత్త మల్టీ-లేన్ ఫ్రీ ఫ్లో (ఎంఎల్‌ఎఫ్‌ఎఫ్) టోల్ కలెక్షన్ వ్యవస్థలు అందుబాటులోకి రానున్నాయి. రహదారులపై వాహనాలు ఎలాంటి ఆటంకం లేకుండా ముందుకు సాగేందుకు వీలుగా భౌతిక టోల్ ప్లాజాలను తొలగించేందుకు ప్రయత్నిస్తున్న జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ).. దేశంలోనే తొలిసారి ఢిల్లీలోని ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేపై ఎంఎల్‌ఎఫ్‌ఎఫ్ టోల్ కలెక్షన్ వ్యవస్థ ద్వారా టోల్ ఫీజును వసూలు చేసేందుకు బ్యాంకుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించింది. ఈ ప్రణాళిక విజయవంతమైతే మొత్తం 28 కి.మీ. పొడవు ఉండే ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేపై ఒక్క టోల్ ప్లాజా మాత్రమే ఉంటుంది. ఆ రహదారిపై ప్రయాణించే వాహనాల నుంచి ఎంఎల్‌ఎఫ్‌ఎఫ్ టోల్ కలెక్షన్ వ్యవస్థ సేకరించి, పంపే డాటా ఆధారంగా సదరు వినియోగదారుల ఫాస్టాగ్ వాలెట్ నుంచి బ్యాంకే టోల్ ఫీజును రాబడుతుంది. ఒకవేళ టోల్ ఫీజును చెల్లించకపోతే ఆ విషయం వెహికల్ పోర్టల్‌తోపాటు ఫాస్టాగ్ యాప్‌లో కనిపిస్తూ ఉంటుంది. ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేపై ఎంఎల్‌ఎఫ్‌ఎఫ్ టోల్ కలెక్షన్ వ్యవస్థ విజయవంతమైతే ఇతర ఎక్స్‌ప్రెస్ వేలపై ఏర్పాటు చేయాలని ఎన్‌హెచ్‌ఏఐ భావిస్తున్నది.

# సమగ్రఇంటింటిసర్వేనువిజయవంతంచేయాలి:

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకాంచి సుదర్శన్ గౌడ్.
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 05.



సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా, వృత్తి, ఉపాధి, జీవన ప్రమాణాల మెరుగుదల కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా "సమగ్ర ఇంటింటి సర్వే"ను చేపట్టినందుకు శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకాంచి సుదర్శన్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. అలాగే తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ తొలిసారిగా అధికారంలోకి వచ్చి ప్రజాపాలనలో భాగంగా సర్వేకు స్ఫూర్తినిచ్చిన కాంగ్రెస్ పార్టీ అధినాయకుడు రాహుల్ గాంధీ మరియు ఇతర పెద్దలకు, డెడికేటివ్ కమిటీ పెద్దలకు, ఆ కమిటీ వేయడానికి స్ఫూర్తినిచ్చిన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులకు సుదర్శన్ గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు.తెలంగాణ ప్రజల స్థితిగతులను సరిగ్గా అర్థం చేసుకున్నప్పుడే ప్రజలకు అవసరమైన అభివృద్ధిని, సంక్షేమాన్ని చేపట్టవచ్చనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి నవంబర్ 6 తేదీన చేపట్టిన సర్వేకు ప్రతి ఒక్కరూ విధిగా సమాచారం అందించి, సర్వేను విజయవంతం చేయవలసిందిగా సుదర్శన్ గౌడ్ కోరారు. సరైన సమాచారం ఇవ్వడం వల్ల సరైన ప్రణాళికలకు అవకాశం కలుగుతుందని, సర్వే చేసేవారు సమాచారాన్ని జాగ్రత్తగా సేకరించాలని సూచించారు. సేకరించిన సమాచారాన్ని ఎవరూ బహిరంగంగా వెల్లడించరు. కనుక అన్ని ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని, దాట వేయవద్దని తెలిపారు. సర్వే సిబ్బందికి అన్ని రకాలుగా సహాయ, సహకారాలు చేయడానికి అన్ని స్థాయిల అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉంటారని, ఎక్కడైనా ఎలాంటి సమస్య ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని సుదర్శన్ గౌడ్ కోరారు. 15 రోజులపాటు జరిగే ఈ సర్వేకు సర్వే సిబ్బంది ఇంటికే వస్తారు కనుక ఎవరు ఎలాంటి ఆందోళన చెందవద్దని వారు తెలిపారు. మీ ఇంటికి వచ్చే సర్వే సిబ్బందికి శివంపేట మండల ప్రజలు తగిన విధంగా సహకారం అందించి, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేస్తున్న "ప్రయోజనకరమైన సర్వే"ను విజయవంతం చేయాలని వారు కోరారు.

# రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ భవన్ లో టీ.జే.ఎం.యు ప్రెస్ మీట్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ ఆధ్వర్యములో జరగబోవు రాష్ట్ర కార్యవర్గ సవేశం నవంబర్ 11వ తేదిన ఏర్పాటు కోసం కొత్తగూడెం రిటైర్డ్ ఉద్యోగుల ఫెంక్షనర్సు భవన్ లో ప్రెస్ మీట్ ఏర్పాటు చెసారు.ముఖ్య అతిధులుగా ఢిల్లీ నుండి ఎన్ యూ జే ఐ యూనియన్ జాతీయ అధ్యక్షులు రాస్ బిహారీ.రాష్ట్ర నాయకులు హాజరు అవుతారు.రాష్ట్ర కార్యవర్గ సమావేశం భద్రాద్రి కొత్తగూడెం జిల్ల కొత్తగూడెం లో జరుగును.సోమవారం రాష్ట్ర కార్యవర్గ సమావేశం తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ కి అనుబంధ సంస్థ గా వున్న నేషనల్ యూనియన్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యములో జరుపుటకు ఈ సవేశాన్ని ఏర్పాటు చేయ నైనది.ఈ సమావేశంలో ముఖ్య అతిధులుగా విచ్చేసిన జాతీయ అధ్యక్షులు ఎప్పటి నుండో కీలకంగా వున్న జర్నలిస్టుల పలు సమస్యలపై ప్రసంగించేదరు.ఈ మధ్య కాలంలో తెలంగాణ హై కోర్ట్ జర్నలిస్టులపై గత ప్రభుత్వం తీసుకొచ్చిన 239 జీవో నెంబర్ నీ రద్దు చేసిన విషయం అందరికి విదితమే దీనిపై వివరణ,హెల్త్ కార్డులు జారీ విషయములో వివరణ.ప్రతి ఒక్క వర్కింగ్ జర్నలిస్టుకి అక్రిటీడేషన్ కార్డులు ఇవ్వాలని చర్చ.ఇండ్ల స్థలాలు గూర్చి వివరణ.కొన్ని యూనియన్ లు సొసైటీలు పెట్టి జర్నలిస్టులను అయోమయానికి గురిచేస్తున్న సంఘటనలపై వివరణ.ప్రతి జర్నలిస్టు కి జివిత భీమ విషయములో కీలకమైన సమాచారం.రిటైర్డ్ జర్నలిస్టులకి 15,000 పెన్షన్,రాష్ట్రములో యూ ట్యూబ్ చానెల్ లపై చర్చ గోష్టి.రాష్ట్రములో ప్రతి జిల్లాకి ఒక నూతన జర్నలిస్టు భవనం ఏర్పాటు.జర్నలిస్టులపై అక్రమ కేసులు దాడులపై అవగాహన కల్పిస్తూ ఒక ప్రత్యేకమైన కమిషన్ ఏర్పాటు చేయాలని నివేదిక.ఇలా రకరకాల పలు సమస్యల పై సమావేశం వుంటుంది,

# విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మలను వంచనకు గురి చేస్తున్న ప్లానింగ్ బోర్డు

తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ పోతుగంటి వీరాచారి
ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్5) సూర్యాపేట:



విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మలను వంచనకు గురి చేస్తున్న ప్లానింగ్ బోర్డు ప్రభుత్వంవిశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ జాతీయులను ఒకే కులస్థులు గా పరిగణించాలని తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ పోతుగంటి వీరాచారి మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం లోని బిసి కమిషన్, ప్లానింగ్ బోర్డు ఆధ్వర్యంలో జరుగనున్న బిసి కేను గణన ఎన్యుమరేషన్ ఫార్మాట్ లో విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ లను కులంగా కాకుండా వృత్తులుగా పేర్కొనడం భావ్యం కాదని అన్నారు. సాంప్రదాయ వృత్తులైన కమ్మరం, వడ్రంగం, ఇత్తడి, శిల్పి, స్వర్ణకార వృత్తులను నిర్వహిస్తున్న వారందరిని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ జాతీయులు గానే గుర్తించాలని అంతేకాకుండా విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ జాతీయులు నిర్వహించే పంచవృత్తులకు బదులుగా సాంప్రదాయ వృత్తుల జాబితాలో కేవలం కమ్మరం వడ్రంగం, స్వర్ణకార వృత్తులను కులాలుగా ముద్రించడం జరిగింది ఇదే ఫార్మాట్ లో అయిదు వృత్తులకు కేవలం మూడు వృత్తులనే సాంప్రదాయ వృత్తులుగా పేర్కొనడం ఇత్తడి, శిల్పి వృత్తులను విస్మరించారని అన్నారు.ఈ ఎన్యుమరేషన్ ద్వారావిశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ జాతీయుల మనోభావాలను దెబ్బ తీస్తున్నారని ప్లానింగ్ బోర్డు వారిచే ముద్రితమైన ఎన్యుమరేషన్ ఫార్మాట్ విషయంలో జరిగిన ఈ పొరపాటును ప్రభుత్వం వెంటనే సవరించాలని ప్రభుత్వాన్ని తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం డిమాండ్ చేస్తుందని అన్నారు. ఎన్యుమరేషన్ ఫార్మాట్ లలోని ఆ పేజిలను తిరిగి ముద్రాంచాలని ఆ తర్వాతనే ఎన్యుమరేషన్ జరుపాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్లానింగ్ బోర్డు అధికారులు కావాలనే ఇలా చేస్తున్నారనే అనుమానం వ్యక్తం చేశారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల సందర్శన

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ,తాళ్ల సింగారం, పంతంగి, అంకిరెడ్డిగూడెం ,గుండ్ల బావి, %వా%.లింగోటం ,నేలపట్ల, మందోల్లగూడెం ,ఏఎంసి చౌటుప్పల కేంద్రాలను సంఘం అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి సందర్శించారు. ఆయా కేంద్రాలలో రైతులకు పలు సూచనలు, సలహాలు తెలియజేశారు .రైతులు తమ ధాన్య రాశులలో తాలు,తేమా, మట్టిపెడ్డలు లేకుండా తమ ధాన్యాన్ని శుభ్రపరచుకోవాలని రైతులకు తెలిపారు.తేమ శాతం 17 లోపు ఉండేటట్టు రైతులు తమ ధాన్యాన్ని ఎండబెట్టుకోవాలని కోరారు .అదేవిధంగా రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే తమ ధాన్యాన్ని అమ్మి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని తెలియజేశారు, మరియు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో మంచినీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం, కల్పించాలని తెలిపారు. సీరియల్ నెంబర్ ప్రకారం రైతులు తమ ధాన్యాన్ని ఎండబెట్టుకొని పట్టుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని వారికి తెలిపారు. ఏ ఈ ఓ లు ధృవీకరించిన ధాన్యాన్ని తూకం వేసి కేటాయించిన రైస్ మిల్లుకు పంపవలసినదిగా కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు తెలిపారు .గన్ని బ్యాగులను ఎప్పటికప్పుడు కొరత లేకుండా సివిల్ సప్లై వారి నుండి తెప్పించుకోవలసినదిగా సెంటర్ ఇన్చార్జిలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి వై.రమేష్ పాల్గొన్నారు.

# బీసీలకు రాజకీయ చైతన్యం చేయడమే లక్ష్యం పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ నియామకం

ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో




షాద్ నగర్ నియోజకవర్గంలో బీసీ సేన సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ యాదవ్ గారు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ, స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు గడిచినా, సగానికి పైగా ఉన్న బీసీలు అన్ని రంగాలలో వెనుకబడి ఉండడం పాలకులు సిగ్గుపడతారని అన్నారు. బీసీలు చైతన్యం కావాలని, బీసీలు ఐక్యంగా కమిటీలుగా ఏర్పడి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా పసుపుల ప్రశాంత్ ముదిరాజ్, షాద్ నగర్ నియోజకవర్గ అధ్యక్షుడిగా ముకొంద నరేష్, ప్రధాన కార్యదర్శిగా నరసింహచారి నియమితులయ్యారు.కార్యక్రమంలో బీసీ సేన నాయకులు మల్లేష్, శ్రీశైలం, కృష్ణ, యాదగిరి, మదన్ మోహన్, నందు, సాయి కుమార్, రమేష్ యాదవ్, శ్రీకాంత్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# రెండవ ఏఎన్ఎం ల రాష్ట్ర మహాసభ విజయవంతం చేయండి పానుగంటి పర్వతాలు

ప్రజా గొంతుక /రంగా రెడ్డి బ్యూరో





నవంబర్ 17న షంషాబాద్ లో జరగనున్న రెండవ ఏఎన్ఎంల తెలంగాణ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు పిలుపునిచ్చారు. ఈ మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్లు శంషాబాద్ లోని ఎలైట్ హొటల్ ఆవరణలో విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా పర్వతాలు మాట్లాడుతూ, సెకండ్ ఏఎన్ఎంలను ప్రభుత్వం అనేక రకాల పనులు చేయిస్తూ, వారి సేవలను గుర్తించకుండా ఇబ్బందులకు గురి చేయడం బాధాకరమని విమర్శించారు. సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ, రాత పరీక్షలు లేకుండా వారు చేసిన పనిని గుర్తించి, దేశారతంగా వారికి ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. గత 15 సంవత్సరాలుగా సేవలు అందిస్తున్న సెకండ్ ఏఎన్ఎంలను ప్రభుత్వం గౌరవించకపోవడం విచారకరమని అన్నారు.మహాసభలో సెకండ్ ఏఎన్ఎంల సమస్యలపై చర్చించి, భవిష్యత్తు పోరాటాలకు కార్యాచరణ రూపొందించనున్నట్లు పర్వతాలు తెలిపారు. ఈ పోస్టర్ విడుదల కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి దత్తు నాయక్, కే చందు యాదవ్, వనంపల్లి జైపాల్ రెడ్డి, వడ్ల సత్యనారాయణ, ఎస్ మల్లేష్, ఏఎన్ఎం సంఘం నాయకురాలు అరుణ, పద్మ, సువర్ణ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# టిపిటిఎఫ్ నూతన మండల శాఖ ఎన్నిక

ప్రజాగొంతుక న్యూస్ (పాపన్నపేట) :





తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ పాపన్నపేట మండల సర్వసభ్య సమావేశం మంగళవారం ఎల్లాపూర్ గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాల జరిగింది.ఈసమావేశానికి బాలరాజు అధ్యక్షత వహరించారు.ముఖ్య అతిథులుగా రామ్ కిషన్,మాజీ రాష్ట్ర కార్యదర్శి హాజరయ్యారు.ఈసందర్భంగా రాంకిషన్ మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల బిల్లులన్నీ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని పిఆర్ సి ని ప్రకటించి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎన్నికల అధికారులుగా నజిరుద్దీన్,గోపాల్ పరిశీలకులుగా హీరాలాల్ రాష్ట్ర కౌన్సిలర్ గా వ్యవహరించారు.కాగా కొత్త శాఖను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.పాపన్నపేట మండల అధ్యక్షుడిగా ఇ.బాలరాజు,ప్రధాన కార్యదర్శిగా ఎం.రమేష్,ఉపాధ్యక్షులు గా 1)గన్ను 2)ఎల్ కిషన్ 3)అనిల్ కుమార్ 4)లక్ష్మి 5)షహీన్ బేగం కార్యదర్శులుగా..1)జయవర్ధన్ 2)నవీన్ కుమార్ 3)కవిత 4)ముజీబ్ 5) విశ్వనాథ్,జిల్లా కౌన్సిలర్ లు గా 1)విక్రమ్ గౌడ్ 2)సుబ్బారావు 3)వెంకటేశం 4)మంజుల 5)బాబు 6)శ్రీనివాస్ 7)లోక్య నాయక్ లు ఎన్నిక కావడం జరిగింది.

# ఈనెల 7న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే జాతీయ సెమినార్ జయప్రదం చేయాలి

ఎంసీపీఐయు జాతీయ కమిటీ సభ్యుడు వరికుప్పల వెంకన్న పిలుపు

ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్5) సూర్యాపేట: ఈనెల 7న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే జాతీయ సెమినార్ జయప్రదం చేయాలని






ఎం సి పి ఐ యు కేంద్ర కమిటీ సభ్యుడు వరికుప్పల వెంకన్న,పార్టీ జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ లు పిలుపునిచ్చారు.మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల కలిసి పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 5 .6. 7. తేదీలలో హైదరాబాద్ మహానగరంలోని ఓంకార్ భవన్ . బి.ఎన్.రెడ్డి హాల్లో. కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ సమావేశాల సందర్భంగా ప్రస్తుత రాజకీయ పరిస్థితులు మతోన్మాదపాసిస్టు. కార్పొరేషన్ శక్తుల ప్రమాదం వామపక్ష కమ్యూనిస్టు శక్తుల కర్తవ్యం. అనే అంశంపై ఎంసిపిఐయు ఆర్ఎంపిఐ ఆధ్వర్యంలో జరిగే జాతీయ సెమినార్కు. దేశంలోని 18. కమ్యూనిస్టు పార్టీల నాయకులు హాజరవుతున్నారని .సెమినార్ ను జయప్రదం చేయాలని కోరారు. బిజెపి ప్రభుత్వం న్యాయ వ్యవస్థ పై ఆదిపత్యం కోసం నిత్యం జోక్యం చేసుకుంటుందని. ఎన్నికల కమిషన్ పూర్తిగా బీజేపీ ప్రభుత్వా ఆదేశాలకు కట్టుబడి పనిచేస్తూ .అన్ని స్వతంత్ర ప్రభుత్వ వ్యవస్థను నీరు కార్చి పూర్తిగా దేశంలో అధ్యక్ష తరహా నియంతృత్వ ప్రసిస్తూ పాలనకు ఏర్పాటు చేసుకుంటున్న బిజెపి పాలనకు వ్యతిరేకంగా దేశంలో వామపక్ష కమ్యూనిస్టు పార్టీలు ఏకం కావలసిన అవసరం ఉందని తెలిపారు. ఎం సిపిఐ యు వ్యవస్థాపకులు అమరజీవి మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ తాను బ్రతికున్న కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కమ్యూనిస్టులు ఐక్యత కోసం మొదట ఏడు కమ్యూనిస్టు పార్టీలను ఐక్యం చేసి ఆ తర్వాత తొమ్మిది కమ్యూనిస్టు పార్టీలను ఒక వేదిక మీదికి తీసుకొచ్చి ఆ పార్టీలకు కన్వీనర్ గా వ్యవహరించిన చరిత్ర ఓంకార్ దని గుర్తు చేశారు. ఎం సిపిఐ యు మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ మహమ్మద్ గౌస్ దేశంలో ఉన్నటువంటి అన్ని కమ్యూనిస్టు పార్టీలను ఐక్యం చేయాలని తాను బ్రతికి ఉన్న కాలంలో రాజధాని ఢిల్లీలో ఎం సిపిఐ యు పార్టీ. కార్యాలయం ప్రారంభోత్సవానికి అమరజీవి కామ్రేడ్. సీతారాం ఏచూరి . ఆనాటి సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి తో పాటు వివిధ కమ్యూనిస్టు పార్టీ నాయకులను ఆహ్వానించడం జరిగిందని అన్నారు. ఏడవ తేదీన జరిగే జాతీయ సెమినార్ కార్యక్రమానికి ఎంసిపియు జాతీయ ప్రధాన కార్యదర్శి మద్ది కాయల అశోక్ ఓంకార్ దేశంలోని 18 రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీల నాయకులను సంప్రదించి కమ్యూనిస్టుల ఐక్యత కోసం వామపక్ష కమ్యూనిస్టు పార్టీలను ఐక్యం చేసి కమ్యూనిస్టుల ఐక్యత కోసం కృషి చేస్తున్నారని వెంకన్న తెలిపారు.ఎం సిపిఐ యు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గాదగోని రవి,అధ్యక్షతన జరిగే ఈ సెమినార్కు. ఆర్.ఎం.పి.ఐ చైర్మన్. కే, గంగాధరన్, ఎం సిపిఐ యు జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి. కామ్రేడ్ కూనమినేని సాంబశివరావు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ .ప్రధాన కార్యదర్శి. కామ్రేడ్ సాదినేని వెంకటేశ్వరరావు సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్. ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ పి.జె జేమ్స్, ఎం ఎల్ పి ఐ రెడ్ ఫ్లాగ్ ప్రధాన కార్యదర్శి. కామ్రేడ్ ఎంఎస్ జయ కుమార్, ఏఐఎఫ్ బి ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జి .దేవరాజన్ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ ఎన్ ఎస్ మూర్తి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ జివిస్ రామచంద్రన్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు. కామ్రేడ్ వేములపల్లి వెంకటరామయ్య, సిపిఐ ఎంఎల్ కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ గుర్రం విజయకుమార్, ఆర్ఎస్పీ కేంద్ర కమిటీ సభ్యులు. కామ్రేడ్ జానకి రాములు, ఎస్ యు సి ఐ సి నాయకుడు కామ్రేడ్ గోవిందరాజులు, అరుణోదయ సాంస్కృతిక గౌరవ అధ్యక్షురాలు కామ్రేడ్ విమలక్క, హాజరవుతున్నారని ప్రజాస్వామిక వాదులు, విద్యార్థులు, యువజనులు, మహిళలు, మేధావులు, అధిక సంఖ్యలో హాజరై సెమినార్ ను జయప్రదం చేయాలని కోరారు.

## రాహుల్ గాంధీ సభకు తరలి వెళ్ళిన పాపన్నపేట కాంగ్రెస్ నాయకులు.



ప్రజాగొంతుక న్యూస్ (పాపన్నపేట)

మండల కేంద్రమైన పాపన్నపేట నుండి రాహుల్ సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులురాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ కు వెళ్లడం జరిగింది,వెళ్లి స్వాగతంపలికిన పాపన్నపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగంపేట నరేందర్ గౌడ్,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మూసేటి కిష్టయ్య,ఎండి బాబర్ పటేల్,కేస గల్ల ప్రవీణ్ గౌడ్, టపా రాములు సార్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాదయాత్రను విజయవంతం చేయాలి

వలిగొండ నవంబర్ 5 ప్రజా గొంతుక ప్రతినిధి



ఈనెల 8న వలిగొండ మండలంలోని సంగెం. గ్రామానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మూసి పునర్జీవం కోసం పాదయాత్ర చేస్తున్న సందర్భంగా వలిగొండ మండలంలోని రైతులు.కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో వచ్చి పాదయాత్రను విజయవంతం చేయాలని వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేగల అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు

## లోకల్ ఆటోయూనియన్ ర్యాలీ




ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

తెలంగాణ రాష్ట్ర అటో యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో ఆటో కార్మికుల సమస్యల గురించి రాష్ట్రవ్యాప్తంగా మహాధర్న కార్యక్రమం చేపట్టడం జరిగింది. అందులో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఆందోల్ మైసమ్మ లోకల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ తీయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఆటో కార్మికులకు సంవత్సరానికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని ఎన్నికల సమయం లో హామీనిచ్చారు. ఇంతవరకు ఇవ్వలేదు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్రీ (ఉచిత) బస్సు హామీ వలన ఆటో కార్మికుల మీద ఘోరమైన భారం ఏర్పడింది దీని వలన ఆటో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయి ప్రభుత్వం తక్షణమే ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు పాండల మల్లేష్ ఉపాధ్యక్షులు మానుపాటి వెంకటేష్ ప్రధాన కార్యదర్శి బూడిద ఎట్టయ్య సహాయ కార్యదర్శి కాసాని కుమార్ కోశాధికారి కోళ్ల శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు బండ సంజీవ రాజ కొండ సైదులు సీనియర్ నాయకులు దేశట్ల లింగస్వామి వెంకట్ స్వామి ఎస్కే గాలీబ్ జే మల్లయ్య చంద్రం రాఘవేంద్ర సిహెచ్ స్వామి కే శ్రీశైలం బి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్

రంగారెడ్డి జిల్లా మున్సిపల్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి

ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో




రంగారెడ్డి జిల్లా మున్సిపల్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి బుధవారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో జరిగిన మున్సిపల్ కార్మికుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని మండల కార్యదర్శి టి. ఆనంద్ ఆధ్వర్యంలో దుర్గా కన్వెన్షన్ దగ్గర నిర్వహించారు.ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, మున్సిపల్ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ మరియు ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి, కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు "సమాన పనికి సమాన వేతనం" పద్ధతి పాటించాలనే ఆదేశాలను తక్షణం అమలు చేయాలని కోరారు. కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలుగా అమలు చేయడం, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు సవరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. అలాగే, కార్మికులకు క్యాజువల్ లీవ్‌లు మరియు జాతీయ పండుగల సెలవులు కల్పించాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులను చిన్నచూపు చూడకుండా వారికి సముచిత గౌరవం ఇవ్వాలని సూచించారు.ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి, మైలార్ దేవ్ పల్లి డివిజన్ మున్సిపల్ సంఘం కమిటీని 21 మంది సభ్యులతో ప్రతిపాదించారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్న కమిటీ సభ్యులు:అధ్యక్షుడు: వై. సాయిలుఉపాధ్యక్షులు: శేఖర్, పెంటయ్య, సంతోష, చంద్రయ్యప్రధాన కార్యదర్శి: ఏ. రాజుసహాయ కార్యదర్శులు: రంజిత్, ఉషారాణి, మహేష్కౌన్సిల్ సభ్యులు: శ్యామలమ్మ, రాజు, శంకరమ్మ, మోహన్, ఐలేష్, యాదమ్మ, దేవేందర్, రాములమ్మ, నరేందర్, స్వరూప, రమేష్, కే. లక్ష్మిఈ కమిటీతో మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.

## సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు 6, 7,8 తేదీల్లో

### ఇండ్ల జాభితా (హౌస్ లిస్టింగ్) తయారు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

ప్రజాగొంతుకు న్యూస్ (మెదక్ ప్రతినిధి)



బుధవారం నుండి హౌస్ లిస్టింగ్ ప్రారంభం కానున్న నేపథ్యంలో మంగళవారం మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, సూపర్ వైజర్లుతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 6, 7,8 తేదీల్లో గ్రామ, మున్సిపాలిటీలో ఇంటింటి జాభితా ప్రారంభం చేయాలని తెలిపారు. రెండు రోజుల్లో ఇంటింటి జాభితా గణనలో ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటించాలని, సర్వే పూర్తి అయిన తదుపరి మార్కర్ పెన్ తో తేదీ వేయాలని సూచించారు. 8వ తేదీ నుండి సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభం కావాలని తెలిపారు. ఈ ప్రక్రియ 15రోజుల్లో పూర్తి చేయుటకు పభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు,జిల్లాలో 21 మండలాలు, 2, లక్షల 13,950 ఇండ్లు సర్వే నిర్వహణకు 1571 ఎన్యూమరేషన్ బ్లాకులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సర్వే నిర్వహణకు గ్రామీణ ప్రాంతాల్లో 1468 మంది, పట్టణ ప్రాంతంలో 256 మందితో కలిపి మొత్తం 1724 మంది ఎన్యూమరేటర్లును నియమించామని, తెలిపారు. పర్యవేక్షణకు గ్రామీణ ప్రాంతాలకు 160 మంది, పట్టణ ప్రాంతానికి 26 మంది, మొత్తం 186 మందిని నియమించినట్లు తెలిపారు.ఎన్యూమరేటర్లగా పీఎస్ ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, విఓఎస్ లను నియమించినట్లు తెలిపారు.సర్వే పూర్తయిన ప్రతీ ఇంటికి అంటించిన స్టిక్కర్ లో చెరిగిపోకుండా మార్కర్ పెన్ తో తేదీలు వేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వే నిర్వహణకు జిల్లాలో ఇండ్లను గుర్తించి సన్నద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. 6వ తేదీ నుంచి ఎన్యూమరేటర్లు క్షేత్ర స్థాయికి వెళ్లి ఇంటింటి జాభితా సర్వే చేయనున్నట్లు తెలిపారు. గణనకు 150 ఇళ్లను ఒక ఎన్యూమరేషన్ బ్లాక్ గా తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ఒక్కొక్కరు రోజుకు కనీసం పది ఇళ్ల చొప్పున పదిహేను రోజుల్లో 150 ఇళ్ల సర్వే పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు పేర్కొన్నారు. ఈబీలను పరిగణనలోకి తీసుకున్నామని, అయితే, జనాభా పెరిగినందున ఎన్యూమరేషన్ బ్లాక్ లో 150 కు మించి ఇళ్లు ఉంటే 150 ఇళ్లకు ఒకరు, పైబడిన ఇళ్లకు అదనంగా ఒక ఎన్యూమరేటర్ ను నియమించినట్లు తెలిపారు, సర్వేపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.. రోజుకు పది ఇళ్ల చొప్పున 15 రోజుల్లో ఎన్యూమరేషన్ పూర్తిచేయాలని లక్ష్యాన్ని నిర్దేశించామని, ఎన్యూమరేటర్లకు స్టేషనరీతో కూడిన కిట్ ఇస్తున్నామని తెలిపారు. సర్వేకు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను నియమించామని అట్టి ఉపాధ్యాయులు ఒక పూట పాఠశాలకు వెళ్లి మధ్యాహ్న భోజనం అనంతరం సర్వేలో పాల్గొనాలని సూచించారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో జిల్లాలోని అన్ని ఇళ్లను సర్వే చేయనున్నట్లు తెలిపారు. ఏ రోజుకారోజు వివరాలను ఆన్లైన్ చేయడానికి డేటా ఎంట్రీ సిబ్బందిని నియమించాలని అన్నారు. సర్వే చేసే ప్రాంతాల్లో ఒక రోజు ముందుగానే విస్తృత సమాచారం ఇచ్చి ప్రజలు సర్వేకు అవసరమైన అన్ని పత్రాలు అందుబాటులో ఉంచుకునేలా అవగాహన కల్పించాలని తద్వారా నిర్దేశిత సమయంలో సర్వే పూర్తవుతుందని తెలిపారు.

## శ్రీ సాయి నర్సింగ్ హోమ్ ఆసుపత్రిలో గైకాలజిస్ట్ డాక్టర్ మమత.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 5 :



మెదక్ జిల్లా శివంపేట మండల కేంద్రంలోని శ్రీ సాయి నర్సింగ్ హోమ్ ఆసుపత్రిలో కొంపల్లి కి చెందిన ప్రముఖ అస్పత్రి రినోవా ఆసుపత్రిలో గైకాలజిస్ట్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మమత శివంపేట మండల కేంద్రంలోని శ్రీ సాయి నర్సింగ్ హోమ్ లో ప్రతి బుధవారం ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు, లేడీ డాక్టర్ అందుబాటులో ఉండును. కావున శివంపేట మండల పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని శ్రీ సాయి నర్సింగ్ హోమ్ యజమాన్యం మరియు సిబ్బంది తెలిపారు.

## గౌడ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా. అన్నయ్య గౌడ్.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్



పెద్దపెల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ఇటీవల నియామకమైన అంతటి అన్నయ్య గౌడ్ ను కొల్లూరు గ్రామ గౌడ్ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా వారి నివాసంలో కలిసి ఘనంగా సన్మానించారు. గౌడ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు కోరగా మంత్రి శ్రీధర్ బాబు ,ఎమ్మెల్యే విజయ రామారావు సహకారంతో గౌడ సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బైరి రవి గౌడ్, తోట తిరుపతి గౌడ్, సిరిశెట్టి సారయ్య గౌడ్, తోట అనిల్ గౌడ్, పూల సదయ్య గౌడ్, మరక శ్రీనివాస్ గౌడ్, సదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిపల్లి గ్రామ ప్రజల ఉదారత్వం సేవా నిరతత్వం

ప్రజా గొంతుక న్యూస్ గండీడ్ నవంబర్ 5

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలోని రెడ్డిపల్లి గ్రామంలో అనేక సంవత్సరాలుగా గ్రామంలోని వ్యవసాయ వ్యాపార ఉద్యోగ రంగాల్లో స్థిరపడినటువంటి వారు గ్రామంలోని కాకుండా గ్రామం బయట ఉద్యోగరీత్యా నివసిస్తున్న వారు గ్రామంలో జరిగే అనేక కార్యక్రమాలతో పాటు ఆధ్యాత్మిక శుభ మరియు ఆపద సమయాలలో గ్రామంలోని పేదవారికి ఏ అవసరం వచ్చిన మేమున్నామంటూ ముందుకు వచ్చి స్వచ్ఛందంగా తమకు వీలైనంత సహాయం అందిస్తున్నారు ఈ మధ్యనే నిరుపేద కుటుంబానికి చెందిన కమ్మరి కృష్ణయ్య అనారోగ్య కారణాలతో అకస్మాత్తుగా మరణించడం జరిగింది. తెలిసిన వెంటనే గ్రామంలోని పెద్దలు యువకులు, ఉద్యోగులు వ్యవసాయదారులు భజన మండలి భక్తులు అందరూ తమకు తోచిన సహాయం అందించి కమ్మరి కృష్ణయ్య కుటుంబానికి కొద్దిపాటి ధైర్యాన్ని నింపడం జరిగింది ఈ విధంగా ఎల్లప్పుడూ రెడ్డిపల్లి లో ఉండే పెద్దలు సహాయ గుణాన్ని కలిగి ఉండటం చాలా అభినందనీయం

## హనుమాన్ దేవాలయం పై దాడిని ఖండించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్




ప్రజా గొంతుక /రంగా రెడ్డి బ్యూరో

శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎయిర్పోర్ట్ కాలనీలో హనుమాన్ దేవాలయంపై జరిగిన దాడిని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్, తీవ్రంగా ఖండించారు.తెలంగాణ రాష్ట్రంలో హిందూ దేవాలయాలపై జరుగుతున్న వరుస దాడులపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ఈ విధమైన సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే నిందితులను కఠినంగా శిక్షించాలని ఆయన అన్నారు. నిందితులను వెంటనే పట్టుకొని కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.హనుమాన్ దేవాలయాన్ని హిందూ సంఘాలతో కలిసి సందర్శించిన బుక్క వేణుగోపాల్,అక్కడ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. హిందూ సమాజం పట్ల ఈ విధమైన దాడులు ఆపే విధంగా ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రజా పాలన అంటే పేదల భూములు లాక్కొని, గుడిసెలు కూల్చడమా!... ఏఐకేఎం కేఎస్. కార్యవర్గ సభ్యుడు ప్రసాదన్న

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ములుగు నవంబర్ 5: ప్రజా పాలన అంటే పేదల గుడిసెలు కూల్చడమేనా!.... ప్రజల ప్రభుత్వమని చెప్పుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల గుడిసెలను కూల్చడం సరికాదని, ఏఐకేఎం కేఎస్ కార్యవర్గ సభ్యుడు ప్రసాదన్న ఆరోపించారు. ములుగు జిల్లా కేంద్రంలో వీవర్స్ కాలనీలోని రైతు కూలీ సంఘం కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించి ప్రసాదన్న మాట్లాడుతూ, ములుగు మండలం ఇంచర్ల గ్రామ శివారులోని, అంబేద్కర్ నగర్ గుడిశవాసుల గుడిసెలను, గత నెల 26 శనివారం న తొలగించారు. 260 మంది పేద ప్రజలకు ఇంటి స్థలంతో పాటు, ఇల్లు మంజూరు ఇప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ములుగు మండలం, ఇంచర్ల గ్రామ శివారులోని, సర్వే నెంబర్ 17 లో ఎస్సీ, ఎస్టీ, బీసీ కులానికి చెందిన పేదలమైన తాము పక్కా ఇల్లు కట్టుకోలేని పరిస్థితిలో, గుడిసెలు వేసుకొని గత ఎనిమిది సంవత్సరాలుగా నివాస ముంటున్నాము. తమకు పక్కా ఇండ్లు మంజూరు చేయాలని గత ప్రభుత్వ ప్రజా ప్రతినిధులకు, అధికారులకు పలుసార్లు వినతి పత్రాలు ఇచ్చి మొర పెట్టుకున్నామని, అట్టి దరఖాస్తులు మా పరిశీలనలో ఉన్నాయని, అధికారులు, ప్రజా ప్రతినిధులు చెబితే నమ్మామనీ,అంతలోనే పాఠశాల సముదాయం కోసం స్థలం అవసరం ఉన్నదని గుడిసె వాసులను సంప్రదించకుండా శనివారం ఉదయం 5 గంటలకే పోలీసు బలగాలతో ములుగు రెవెన్యూ శాఖ అధికారులు డోజర్లతో గుడిసెలను ధ్వంసం చేసి, కనీసం వాడుకోవడానికి గిన్నెలు, గ్లాసులు నిత్యవసర సరుకులుతో సహా, పూర్తిగా చిధ్రం చేసి మా బ్రతుకులను రోడ్డు మీద పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అదే చోట కాకుండా ఆ చుట్టు ప్రక్కల పరిధిలోనే ఎర్రి గట్టమ్మ వద్ద ప్రభుత్వ రెవెన్యూ భూములు ఉన్నాయనీ, అవి 2 వందల 60 మందికి ఇండ్ల స్థలాల కింద కేటాయించాలని ప్రసాదన్న డిమాండ్ చేశారు. పేదల బతుకులు తెలిసిన ఈ ప్రాంత నివాసురాలు ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), ప్రభుత్వ అధికారులు మమ్మల్ని ఆదుకొని ఇంటి స్థలాలు కేటాయిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం నుండి ఇందిరమ్మ పథకం కింద, మా పేద ప్రజలను గుర్తించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా రైతు కూలి సంఘం కార్యవర్గ సభ్యులు బానోతు నరసింహులు, పల్నాటి మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## మంగళవారం నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి . ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ.

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.
ప్రజా గొంతుక న్యూస్
(మెదక్ ప్రతినిధి)





ఈ తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రి లో పలు వార్డులను పరిశీలించి పేషెట్స్ తో మాట్లాడటం జరిగింది,ఈ తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రి లో పలు వార్డులను పరిశీలించి పేషెట్స్ తో ఆసుపత్రి పనితీరుపై రోజువారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు,ఆసుపత్రి సిబ్బంది అటెండెన్స్ ను పరిశీలించగా డాక్టర్స్, సిబ్బంది అందరూ విధులలో ఉన్నారని డాక్టర్స్ బయోమెట్రిక్ అటెండెన్స్ ద్వారా వారి విధివిధానాలను పరిశీలించడం జరుగుతుందని, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదేశించారు,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీహెచ్సీ ఆస్పత్రి ఆవరణలో ఆస్పత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు,ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట పిహెచ్సి వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులతో సమావేశం నిర్వహించిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ములుగు నవంబర్ 5: ములుగు జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ మాట్లాడుతూ, మండలాల వారీగా వారితో గ్రంథాలయానికి కావలసిన సదుపాయాలు,పుస్తకాలు కావలసిన అవసరాల గురించి అడిగి తెలుసుకున్నారు. వారి గ్రంథాలయంలో ప్రతి రోజూ ఎంతమంది వస్తున్నారు. రెగ్యులర్ గా వచ్చేవాళ్ళు ఎంతమంది వారికి కావలసిన పుస్తకాల వివరాలు తెలుసుకున్నారు. గ్రంథాలయ నిర్వాహకులు వారికి ఉన్న సమస్యలు, వారి జీతాల పెంపు విషయంపై వివరించడం జరిగింది.గ్రంథాలయాల్లో చదువుకో వడానికి వస్తున్న విద్యార్థుల కూ గాని, నిరుద్యోగులకు గాని ఎటువంటి ఇబ్బంది లేకుండా వారికి కావలసిన సదుపాయాలు ఎర్పాటు చేసి వారికి సహకరించాలని అధికారులను ఆదేశించారు.వారికి కావాల్సిన అవసరాలు గాని, పుస్తకాలు గాని, మిగతా విషయాలను రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీమతి సీతక్క గారికి, స్టేట్ చైర్మన్ రియాజ్ గారి దృష్టికి తీసుకెళ్ళి, వారి అవసరాలు సమస్యలు తొందరగా పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ అధికారులు, ఉద్యోగులు,మండల ఉద్యోగులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన ప్రశాంత్ రెడ్డి.

ప్రజా గొంతుక న్యూస్ (పాపన్నపేట)



మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా నియమితులైన చిలుముల సుహాసిని రెడ్డిని జిల్లా గ్రంథాలయం ఆవరణంలో కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా నాయకులు పుల్లన్న గారి ప్రశాంత్ రెడ్డి కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఆయన వెంట మెదక్ మండల కాంగ్రెస్ పార్టీ శ్రీనివాస్ చౌదరి యూత్ కాంగ్రెస్ నాయకులు భరత్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## జాతీయనాయకులవిగ్రహాలకు రక్షణకల్పించాలి.

ప్రజా గొంతుక న్యూస్,
సూర్యాపేట:



దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన జాతీయ నాయకుల విగ్రహాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రక్షణ కల్పించాలని శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం తెలిపారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సోమవారం రాత్రి హైదరాబాదులోని హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ అంబీర్ చెరువు వద్ద నెలకొల్పిన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం సిగ్గుచేటు అన్నారు. ప్రతిరోజు ఆకతాయిలు మందు తాగుతూ మహాత్మా గాంధీని అవమాన పరుస్తున్నారని స్థానికులు తెలుపుతున్న అక్కడి అధికారులు రక్షణ చర్యలు తీసుకోక నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. ఒకవైపు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ నాయకుల స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయాలని ఆకాశమంత ఎత్తుకు విగ్రహాలు నెలకొల్పుతుండగా ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం మూసి నదిని పక్షాన చేసి ప్రపంచంలోనే ఎత్తైన మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించిన శుభ సందర్భంలో ఇలాంటి సంఘటన జరగడం జాతికే అవమానం అన్నారు. ఇలాంటి చర్యలు మళ్లీ పునరావృతం కాకుండా రాష్ట్రంలో ఉన్న అన్ని జాతీయ నాయకుల విగ్రహాలకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు కొండ శ్రీనివాసరావు, నవిలిపురి నరేందర్, బచ్చు శ్రీనివాస్, వాసా చంద్రశేఖర్, సాతునూరి బిక్షం, కోటగిరి శ్రీనివాస్, ఉప్పలంచు కృష్ణ తదితరులు పాల్గొన్నారు..

# ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆర్డిఓకి వినతి పత్రం: హాస్టల్లో మెనూ పాటించని వార్డెన్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో




షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేద విద్యార్థుల హాస్టళ్లలో ఉన్న సమస్యలపై ఆర్డిఓ గారికి ఏఐఎస్ఎఫ్ ఇంచార్జ్ ఆకాష్ నాయక్ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆకాష్ నాయక్ మాట్లాడుతూ, హాస్టల్లో మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని, కొంతమంది వార్డెన్లు నిబంధన ప్రకారం స్థానికంగా ఉండకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. జిల్లా స్థాయి అధికారులు కనీస పర్యవేక్షణ లేకుండా వార్డెన్లకు సహకరిస్తున్నారని, నాణ్యత లేని కూరగాయలు మరియు వంట సామాగ్రి వల్ల విద్యార్థులు సరిగా భోజనం పొందలేకపోతున్నారని పేర్కొన్నారు. ఇంకా, గిరిజన గర్ల్స్ హాస్టల్, బీసీ గర్ల్స్ హాస్టల్, ఎస్సీ గర్ల్స్ హాస్టల్లో 150 మందికి పైగా విద్యార్థులు ఉన్నా సరైన టాయిలెట్ సదుపాయాలు లేవని తెలిపారు. ఈ హాస్టళ్లకు ప్రభుత్వ భవనాలు నిర్మించాల్సిన అవసరం ఉందని, ప్రైవేట్ బిల్డింగ్లను వదిలి ప్రభుత్వ భవనాలు ఏర్పాటు చేయాలని ఇప్పటికే పలు వినతిపత్రాలు అందజేశామని తెలిపారు. చలికాలం ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులకు తక్షణమే దుప్పట్లు అందించాలని, హాస్టళ్లలో ఉన్న మరుగు దొడ్ల సమస్యలు వెంటనే పరిష్కరించాల్సిన అవసరం ఉందని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ షాద్నగర్ అధ్యక్షుడు నరేష్ రాథోడ్ సహా ఇతరులు పాల్గొన్నారు.

# కులగణనపైఅవగాహన సమావేశం

ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు
ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేయబోయే కులగణన పై అవగాహన సమావేశం యాదాద్రి భువనగిరి జిల్లాచౌటుప్పల పట్టణ కేంద్రంలోని లక్కారం కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగినది. ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ..స్థానిక సంస్థల బీసీ రిజర్వేషన్లకు న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. అందరి ఏకాభిప్రాయం మేరకు చర్యలు చేపట్టాలన్నారు. వార్డుల వారిగా సంబంధిత అధికారులతో ఇన్చార్జిలతో కలిసి పనిచేయాలన్నారు పలు అంశాలపై సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పుల నేపథ్యం, న్యాయస్థానాలు లేవనెత్తిన పలు అంశాలపై పట్టణ ప్రజలకు అందరికీ క్లుప్తంగా వివరించి సమాచారం ఇవ్వాలని అన్నారు. కులగణన పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి కుటుంబ సభ్యుల పరంగా ప్రాతిపదికన ఏర్పాటు చేసి సమాచారం సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, కౌన్సిలర్ కోరగాని లింగస్వామి,పందుల రాజేష్,బొంగు జంగయ్య, ఎండి అన్ను బాయ్,చింతల వెంకట్ రెడ్డి,ఎండి రఫీ, రావుల స్వామి,పిల్లల మరి శ్రీనివాస్, కేతరాజు అచ్చయ్య తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిద్దాం

ప్రజా గొంతుక న్యూస్ మహమ్మదాబాద్ నవంబర్ 5




మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిద్దాం అని రిటైర్డ్ జిల్లా విద్యాధికారి విజయ్ కుమార్ అన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల్లో అక్టోబర్ 2 గాంధీ జయంతి నుండి 100 రోజులపాటు 1000 కిలోమీటర్లు బాపు బాటలో సత్యశోధన పాదయాత్ర చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మహమ్మదాబాద్ మండలంలో పాదయాత్ర నిర్వహించారు. గాంధీజీ విగ్రహానికి పూలమాల వేశారు. ఉన్నత పాఠశాల విద్యార్థులతో మాట్లాడారు. సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, ప్రకృతి పర్యావరణం, జీవవైవిద్యాన్ని కాపాడాలని, స్వదేశీ వైద్య విధానాన్ని ప్రోత్సహించాలని, అన్నారు. ఈ కార్యక్రమంలో. మహబూబ్ నగర్ జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు దోమ వెంకటేష్, అనంతయ్య గుప్తా, వేణు గౌడ్, గోపాల్, మన్సూర్, మక్బూల్, ప్రిన్సిపాల్ రాజేందర్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం భవన నిర్మాణానికి భక్తులు సహకరించాలి

జాతీయ అధ్యక్షులు అయ్యప్ప దాస్
ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



శబరిమలకు దగ్గరలో నారాయణతోడు దగ్గర అయ్యప్ప భక్తుల కొరకు నిర్మిస్తున్న అన్నదానం భవన నిర్మాణం నకు భక్తులు సహాయ సహకారం అందించాలని అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ జాతీయ అధ్యక్షులు అయ్యప్పదాస్ కోరారు. మంగళవారం సూర్యాపేట లోని శబరి నగర్ అయ్యప్ప స్వామి దేవాలయం లో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వివిద రాష్ట్రల నుండి వచ్చే అయ్యప్ప స్వామి భక్తులు సేద తిరేలా గదులు, నిత్యం అన్నదానము చేపట్టి భక్తుల ఆకలి తీర్చలని ఉద్దేశంతోనే సొంత భవనం నిర్మిస్తున్నామని అన్నారు. ఇట్టి భవన నిర్మాణంనకు ఆర్థికంగా సహకారం అందించిన దాతల పేర్లు శిలపలాఖం పైన పెడుతామని చెప్పారు. సూర్యాపేట పట్టణం లోని అయ్యప్ప స్వామి దేవాలయం శబరిమల దేవాలయం ను పోలి ఉందని భక్తులు సహకారం అందించినట్లు అయితే శబరిమల లో పనిచేసిన పది మంది పూర్వ మెల్ శాంత్ లతో అయ్యప్ప మహాసంగం పూజ నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తామని దేవాలయం కమిటీ సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమం లో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ కార్యదర్శి బేతి తీర్మల్ రావు, కోఆర్డినేటర్ రాచర్ల రమేష్, మాజీ కార్యదర్శి శంకర్ చౌదరి, కార్యదర్శి భాస్కరచారి, జిల్లా అధ్యక్షులు రంగు ముత్యంరాజు, కోశాధికారి నరేష్, సహాయ కార్యదర్శి ఎస్ శ్రీనివాస్, నవీన్, మొరిశెట్టి సత్యనారాయణ, దేవాలయం అధ్యక్షులు బెలీదే శ్రీనివాస్, కోశాధికారి బచ్చు శ్రీను, సిద్దప్ప, రాజశేఖర్, మాలి లింగారెడ్డి, సుంకాని శ్రీనివాస్, తన్నీర్ వాసుదేవ్, బాలాజీ, కడారి వెంకన్న, జీవన్,తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్ పర్సన్ కు వినతి పత్రాన్ని అందజేసిన పియుడిఏ సాధన సమితి.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్



సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ- రాజమల్లు కు పెద్దపల్లి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ( పియుడిఏ) సాధన సమితి సభ్యులు వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఇటీవలే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జి ఓ నెంబర్ 165 లో పెద్దపల్లి నియోజకవర్గాన్ని కలుపుకొని ఆర్ యుడిఏ ( రామగుండం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ)ని ఏర్పాటు చేయడం వల్ల పెద్దపల్లి అస్తిత్వానికి,అభివృద్ధికి గొడ్డలిపెట్టు గా భావిస్తున్నామని,పియుడిఏ కోసం వారు చేస్తున్న పోరాటాన్ని వివరించి సుల్తానాబాద్ పురపాలక సంఘం అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసి అందులో ఆర్ యుడిఏ ను పెద్దపల్లి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ(పియుడిఏ)గా మార్చాలని బలపరుస్తూ తీర్మానం చేసి ప్రభుత్వానికి నివేదిక పంపించాలని కోరుతూ పియుడిఏసాధన సమితి సభ్యులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ విషయమై సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు సానుకూలంగా స్పందించి తనవంతు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పియుడిఏ సాధన సమితి సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ మండల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తాం.జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అన్నయ్య గౌడ్.

మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు
ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్





పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు లను సుల్తానాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో, అధికారులు, ఈజీఎస్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. గతంలో స్థానిక సంస్థల్లో ప్రజా ప్రతినిధులుగా పనిచేసిన ఉన్న అనుభవంతో మండల అభివృద్ధికి తమ వంతు సహాయ, సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా అన్నయ్య గౌడ్, ప్రకాష్ రావు లు తెలిపారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో గ్రామాల్లో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారానికి, మౌలిక సదుపాయాల కల్పనకు, అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలుక సతీష్,ఎంపీడీవో దివ్యదర్శనరావు, ఈజీఎస్ ఏపిడి సత్యనారాయణ, విజిలెన్స్ ఆఫీసర్ కొమురయ్య, అంబుడ్స్ మెన్ శివప్రసాద్, ఎంపీఓ సమ్మిరెడ్డి, ఏపీవో మల్లీశ్వరి, ఈజీఎస్ ఎస్ఆర్ పి, కార్యాలయ సూపరిండెంట్ ఫక్రుద్దీన్, బాబా , సిబ్బంది పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలి: ఉమ్మడి

## వరంగల్ జిల్లాల ప్రత్యేక అధికారి టీ. వినయ్ కృష్ణారెడ్డి ఐఏఎస్.

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ములుగు నవంబర్ 5: కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని ఉమ్మడి వరంగల్ జిల్లాకు ప్రత్యేక అధికారిగా నియమించబడిన రిహాబిలిటేషన్ అండ్ రీ సెటిల్మెంట్ కమిషనర్ టీ. వినయ్ క్రిష్ణారెడ్డి ఐఏఎస్ అన్నారు. మంగళవారం ఖరీఫ్ 2024 - 25 సీజన్ కి సంబంధించిన ధాన్యం కొనుగోలులో ఉమ్మడి వరంగల్ జిల్లాకు ప్రత్యేక అధికారిగా నియమించబడిన టీ. వినయ్ కృష్ణారెడ్డి ఐఏఎస్, ములుగు జిల్లాలోని చాల్వాయి పి.ఎ.సి.ఎస్. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏర్పాటు చేయవలసిన త్రాగు నీరు, టాయిలెట్లు, ఇతర సదుపాయాలపై రైతుల నుండి ధాన్యం కొనుగోలు, ధాన్యం డబ్బుల చెల్లింపులు మొదలైన వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. దొడ్డు రకం, సన్నరకం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యాన్ని గన్ని బ్యాగులలో తూకం వేసే కుప్పలన్నింటిని ఆరబెట్టి పంపించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు ప్రత్యేక అధికారి వినయ్ క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కు సంబంధించి జిల్లా అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు. ధాన్యం కొనుగోలులో కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయవద్దని ఎఫ్ ఏ క్యూ ప్రమాణాలను పాటించి ధాన్యం కొనుగోలు చేయాలని ధాన్యం కొనుగోలుకి సంబంధించి గన్ని బస్తాలు పంపించడం, ధాన్యాన్ని మిల్లులకు రవాణా చేయడం మరియు సన్న దాన్యానికి బోనస్ చెల్లింపులు మొదలగు చర్యల గురించి పలు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి అవక తవకలు జరగకుండా చూడాలని సూచించారు. అనంతరం జిల్లా కు విచ్చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లాకు ప్రత్యేక అధికారిగా నియమించ బడిన రిహాబిలిటేషన్ అండ్ రీ సెటిల్మెంట్ కమిషనర్ టీ. వినయ్ క్రిష్ణారెడ్డి ఐఏఎస్ కు కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పూల మొక్కను అందచేసి స్వాగతం పలికారు. వారి తో సమావేశమై ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ధాన్యం అన్లోడ్ సమస్యలు, హమాలీలు, లారీల సమస్యల పై కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమములో ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ మహేందర్ జి, డి సి ఎస్ ఓ షా ఫైజుల్ హుస్సేనీ, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాం పతి , డి సి ఓ సర్దార్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# చెట్టు కింద పాఠాలు -ఇబ్బంది పడుతున్న విద్యార్థులు

ప్రజా గొంతుక న్యూస్ బోనకల్లు. ప్రతినిధి మంద అశోక్



ఇది ఎక్కడో మారుమూలపల్లె కాదు మధిర బంజారా కాలనీలోని ప్రభుత్వ పాఠశాల పరిస్థితి. అదనపు తరగతి గదులను నిర్మించాలని విన్నవించుకుంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు. మధిర మున్సిపాలిటీ పరిధిలోని బంజారా కాలనీలో ప్రాథమిక పాఠశాల పరిస్థితి ఎంతో దయనీయం.. తరగతి గది లేక విద్య బోధన చెట్టు కిందికి చేయవలసిన పరిస్థితి ఏర్పడిందంటే విద్య వ్యవస్థ ఎక్కడుందో ఆలోచించుకోవాలి మరి. అన్నిటికి మెరుగులు దిద్ది సౌకర్యాలను ఏర్పాటుచే ప్రభుత్వం విద్య వ్యవస్థను మాత్రం గాలికి వదిలేసిందిఅనే ఆరోపణలు అనేకం, దీనికి నిదర్శనమే మధిర మున్సిపాలిటీ పరిధిలోని బంజారా కాలనీలోని ఈ ప్రభుత్వ పాఠశాల. ఒకటి నుండి ఐదు తరగతులు ఉన్న ఈ పాఠశాలలో సుమారుగా 55 మంది విద్యార్థులు ఉన్నారు. తరగతి గది మాత్రం ఒకటే ఉండడంతో విద్యాబోధన అంతా చెట్ల కింద బోధించవలసి వచ్చిందని సదరు ఉపాధ్యాయులు తెలియజేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే కలగజేసుకొని నిర్మించాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

# మెస్ మరియు కాస్మెటిక్స్ చార్జీలు పెంచినందుకు విద్యార్థుల సంబరాలు

ప్రజా న్యూస్ బోనకల్/ ప్రతినిధి.మంద అశోక్






తెలంగాణ రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు మెస్, కాస్మెటికీ స్ చార్జీలను పెంచిన కృతజ్ఞతగా బోనకల్ ఎస్సీ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులు సంబరాలు చేసుకు న్నారు. ఈ సందర్భంగా తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా ఇన్చార్జి కోటా లోకేష్ పాల్గొని మాట్లా డుతూ. గత 15 సంవత్సరాల నుండి గురుకుల లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మెసే చార్జీలు పెంచకుండా కాలయాపన చేసినందుకు చాలామంది విద్యార్థినిలు ఆరోగ్య పరం గా చాలా సమస్యలు అనుభవించారు.అని ఇప్పుడు ఈ ప్రభుత్వ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కు లకు ధన్యవా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండలం అసోసియేషన్ కమిటీ మండల అధ్యక్షులు ఇరుగు పుల్లారావు జిల్లా గురుకుల పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఖమ్మం పాటి రవి సాంస్కృతిక కన్వీనర్ చాపలమడుగు కోటేశ్వరరావు కార్యదర్శి మల్లెల కృష్ణ ఖమ్మం జిల్లా గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గొల్లమండల శ్రీనివాస్ రావు తరులు పాల్గొన్నారు.

# కష్టపడ్డ వారికే పదవులు, బిజెపి సభ్యత్వం

## వేగవంతం చేయాలి: రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి

ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో



షాద్ నగర్ పట్టణంలోని సోలిపూర్ లో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా, స్థానిక బిజెపి నాయకులు కొమురయ్య, లక్ష్మణ చారితో కలిసి సభ్యత్వ నమోదు ప్రాముఖ్యతను వివరించారు.విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, బిజెపి పార్టీ లో కష్టపడి పని చేసిన వారికి మాత్రమే పదవులు లభిస్తాయని, అందుకే ప్రతి పోలింగ్ బూత్ లో కనీసం రెండు వందల సభ్యత్వాలు నమోదు చేసి, వీరందరినీ క్రియాశీల సభ్యులుగా మార్చాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బూర్గుల గ్రామానికి చెందిన మాధవ చారి కూడా బిజెపి పార్టీలో చేరారు. ఆయనకు పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు.ఈ సభలో బిజెపి సీనియర్ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, మిద్దె గణేష్, మోహన్ సింగ్, చేగు సుధాకర్, అత్తాపూర్ మహేందర్ రెడ్డి, కొమురయ్య, లక్ష్మణ చారి తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ తెలంగాణ పత్రిక ఎడిటర్ ను సన్మానించిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్


ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల




జగిత్యాల జిల్లా కోరుట్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ విశ్వ తెలంగాణ పత్రిక ఎడిటర్ కొండ నవీన్ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ విశ్వ తెలంగాణ పత్రిక ప్రజల సమస్యలను నిర్భయంగా బయటకు తేవాలన్నారు.ఈ కార్యక్రమం లో ఐజేయు జిల్లా కార్యదర్శి అల్లె రాము, ప్రెస్ మిత్రులు కోడూరి ప్రేమ్ కుమార్, కట్టెకోల సురేష్ తదితరులు పాల్గొన్నారు. టీ.యూ.డబ్ల్యూ.జే.(ఐ.జె.యూ) జిల్లా కార్యదర్శి అల్లె రాము ఆధ్వర్యంలో చిరు సన్మానం జాతీయ సేవా రత్న పురస్కారం అందుకున్న కటుకం గణేష్ ను, పుట్టినరోజు సందర్భంగా విశ్వ తెలంగాణ పత్రిక ఎడిటర్ కొండ నవీన్ లను తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ( ఐ.జె.యూ) జిల్లా కార్యదర్శి అల్లె రాము ఆధ్వర్యంలో చిరు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఐ.జె.యూ జర్నలిస్ట్ లు కోడూరి ప్రేమ్ కుమార్, కట్టెకోల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో ప్రాణదాత కటుకం గణేష్ కు ఘన సన్మానం

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల




అంజలి మీడియా గ్రూప్, అందరి టీవీ పదవ వార్షికోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని జాతీయ సేవా రత్న-2024 అవార్డును అందుకున్న ప్రాణదాత కటుకం గణేష్ ను కోరుట్ల పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుంటుక ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే కాకుండా హైదరాబాద్ లాంటి పెద్ద పెద్ద నగరాలలో అవసరం ఉన్నవారికి రక్తాన్ని రక్తదాతలతో ఇప్పించిన గణేష్ ఎన్నో అవార్డులను తీసుకోవడమే కాకుండా జాతీయస్థాయి సేవారత్న అవార్డును అందుకొని కోరుట్ల పట్టణానికే కీర్తి ప్రతిష్టలు తెచ్చాడని పలువురు కొనియాడారు.అన్ని దానాలకన్నా రక్తదానం గొప్పదని, అత్యవసర సమయంలో ఒకరు రక్తదానం చేస్తే ముగ్గురిని కాపాడవచ్చునని, అదేవిధంగా అత్యవసర సమయంలో యువత ముందుండి ఎంతోమంది ప్రాణాలు కాపాడాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం, జిందం లక్ష్మీనారాయణ, పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుంటుక ప్రసాద్, ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్, సహాయ కార్యదర్శి కుమారస్వామి, కోశాధికారి అందే రాజ్ కుమార్, జిల్లా అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, పద్మశాలి నాయకులు గడ్డం మధు, జిల్లా ధనుంజయ్, ముల్క ప్రసాద్, చెన్న విశ్వనాథం,యువత అధ్యక్షులు జక్కుల ప్రవీణ్, వయో వృధుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎక్కల దేవి గంగాధర్, పద్మశాలి మహిళా విభాగం అధ్యక్షురాలు మచ్చ కవిత తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ హయాంలో ఆత్మహత్య చేసుకున్న సర్పంచ్ కుటుంబ దుస్థితికి మీరే కారణం

ఎమ్మెల్యే సంజయ్ ని నిలదీసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



కోరుట్ల నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం మండలమ్ మూలరాంపూర్ సర్పంచ్ సుంచు సంతోష్ కుటుంబ దీన పరిస్థితికి కల్వకుంట్ల కుటుంబమే కారణమని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు స్థానిక పత్రిక విలేకరులతో మాట్లాడుతూ గతంలో మూలరాంపూర్ గ్రామానికి చెందిన అప్పటి సర్పంచ్ సుంచు సంతోష్ అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నాడని అప్పులు చేసి మరీ గ్రామాభివృద్ధి చేసి అప్పటి ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో ఆత్మహత్య చేసుకున్న విషయం యావత్ ప్రజలందరికీ తెలుసునని అన్నారు ప్రొసీడింగ్ లు మాత్రమే ఇచ్చి బిల్లులు ఇప్పించకుండా చేతులు దులుపుకున్న అప్పటి కోరుట్ల ఎమ్మెల్యే మీ తండ్రి కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అప్పటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కారణం కాదా అని ప్రశ్నించారు మీరు చెల్లించని పెండింగ్ బిల్లులు ఇప్పుడు చెల్లించాలంటూ మాజీ సర్పంచ్లతో కలిసి పోలీస్ స్టేషన్ల ముందు ధర్నాలు చేయడం స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అవివేకానికి నిదర్శనమని ప్రజలు అంత గమనిస్తున్నారని తగిన సమయంలో కర్ర కాల్చి వాత పెడతారని జువ్వాడి కృష్ణారావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక ఏ సర్పంచ్ల బిల్లులు పెండింగ్లో ఉన్నాయో ఒకసారి చెప్పే ధైర్యం ఉందా సంజయ్ నీకు అని సూటిగా ప్రశ్నించారు త్వరలోనే మాజీ సర్పంచ్ల పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయం ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు గుర్తు చేశారు

# 2050- విజన్‌తో వరంగల్ మాస్టర్ ప్లాన్ సిద్ధం: రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాలు, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి శ్రీపొంగులేటి శ్రీనివాసరెడ్డి

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 5 : గొప్ప చారిత్రిక నేపధ్యం ఉన్న వరంగల్ నగర అభివృద్ధికి భవిష్యత్ అవసరా లకు అనుగుణంగా 2050 జనాభాను దృష్టిలో పెట్టుకొని రూపొందించిన మాస్టర్ ప్లాన్ తుది దశకు చేరుకుందని, త్వరలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మాస్టర్ ప్లాన్‌ను విడుదల చేస్తారని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాలు , వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి శ్రీపొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.మంగళవారం హైదరాబాద్‌లో ని ఎమ్ .సి.హెచ్ .ఆర్.డీ లో వరంగల్, హన్మకొండ జిల్లాల అభివృద్ధి కార్యక్రమాలపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి , ఆయా జిల్లాల ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన మాస్టర్ ప్లాన్ , వరంగల్ ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్, భద్రకాళి టెంపుల్ అభివృద్ధి, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, మెగా టెక్స్‌టైల్ పార్క్, మామునూరు ఎయిర్‌పోర్ట్, ఎకో టూరిజం తదితర అంశాలపై సమావేశం లో ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, హైదరాబాద్ నగరానికి ధీటుగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి పరచాలన్న కృత నిశ్చయంతో వరంగల్ నగర అభివృద్ధిపై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న వరంగల్ మాస్టర్ ప్లాన్‌ను తమ ప్రభుత్వం కొలిక్కి తీసుకువచ్చిందని అన్నారు. అభివృద్ధి పనుల వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్‌కు అవసరమైన భూసేకరణను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాల ని అధికారులను ఆదేశించారు. 41 కిలోమీటర్ల పరిధి ఉన్న వరంగల్ ఔటర్ రింగ్ రోడ్డును మూడు దశల్లో చేపట్టాలని మొదటి దశలో 20 కిలో మీటర్లు, రెండవ దశలో 11 కిలోమీటర్లు, మూడవ దశలో 9 కిలోమీటర్లు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. హైదరాబాద్ మినహా రాష్ట్రంలో మరెక్కడా ఎయిర్‌పోర్ట్ లేదని వరంగల్ జిల్లాలో ఎయిర్ పోర్ట్ రాబోతోందని, వీలైనంత త్వరగా ఎయిర్‌పోర్ట్ పనులను ప్రారంభించి ఏడాదిలోపు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి అవసర మైన కార్యాచరణను రూపొందించాలని అధికారుల ను ఆదేశించారు. 382 ఎకరాల పరిధిలో ఉన్న చారిత్రాత్మకమైన భద్రకాళి చెరువులో పేరుకుపోయిన పూడికను తీయాలని , ఇందుకు సంబంధించిన పనులను రేపటినుంచే మొదలు పెట్టాలని, ప్రజలకు ఇబ్బంది లేకుండ చెరువును ఖాళీ చేయాలని అధికారులకు సూచించారు . ఈ చెరువు 40 శాతం గుర్రపుడెక్కతో నిండి పోయిందన్నారు. మెగా టెక్స్ టైల్ పార్క్ లో ఏర్పాటు చేసిన కంపెనీలు తప్పనిసరిగా స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను వీలైనంత త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలోపార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య,వరంగల్ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, శాసనసభ్యులు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కె.నాగరాజు, నాయిని రాజేందర్ ,సిఎం ప్రత్యేక కార్యదర్శి బి. అజిత్ రెడ్డి, ఎం.ఎ.యూ.డి. ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్, రోడ్లు , భవనాల కార్యదర్శి శ్రీమతి హరిచందన, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు సత్యశారద, పి. ప్రావీణ్య, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేయడం అభినందనీయం

టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి
ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లను నిర్దేశించేందుకు రాష్ట్ర ప్రభుత్వం డెడికేటెడ్ (ప్రత్యేక) కమిషన్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమనీ టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తీర్పుకు కట్టుబడి అనుగుణంగా సామాజికంగా, ఆర్థికపరంగా వెనుకబాటుతనానికి గురవుతున్న బలహీనవర్గాలకు రాజ్యాంగబద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం డెడికేటెడ్ కమిషన్ ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించడం గొప్ప చారిత్రాత్మక నిర్ణయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన వర్గాల ఆర్థిక, సామాజిక, విద్య, ఉపాధి, రాజకీయ వివరాల సేకరణలో ఏలాంటి న్యాయపరమైన వివాదాలకు తావు ఉండకూడదనే ఉద్దేశ్యంతో ఏలాంటి భేషజాలకు పోకుండా హైకోర్టు సూచనల మేరకు సిఎం రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్లపై డెడికేటెడ్ కమిషన్ ను ఏర్పాటు చేయడంతో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వానికి బీసీలపై ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందనీ టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి పేర్కొన్నారు.

# కుక్కల బెడద తీరేదెన్నడో..



ప్రజా గొంతుక పెబ్బేర్

పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలో వీధి కుక్కల బెడద రోజురోజుకు అధికమౌతుంది. కుక్కలు గుంపులుగా, గుంపులుగా ప్రతి కాలనీలో స్వైర విహారం చిన్న పెద్ద అనే తేడా లేకుండా దాడి చేస్తున్న సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని ప్రజలు వాపోతున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి:ములుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి చాంద్ పాషా

కాసిందేవిపేట వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పిఎ సిఎస్. వైస్ చైర్మన్ మద్రి రాజు.ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ములుగు నవంబర్ 5: ములుగు మండలం, కాసిందేవిపేట గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ములుగు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి చాంద్ పాషా, పిఎ సిఎస్ వైస్ చైర్మన్ మద్రి రాజు, డైరెక్టర్ బోయ రమేష్ ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎండి. అహ్మద్ పాషా, గ్రామ కమిటీ అధ్యక్షులు, రైతులు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్న కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి : షేక్ షాకీర్: హాలియా: నవంబర్: 05



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ నందు కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను యొక్క పుట్టినరోజు వేడుకలు మిత్రులతో కలిసి ఘనంగా జరుపుకొని కేక్ కట్ చేశారు ఈ కార్యక్రమంలో కొండేటి శ్రీను ,కేతపల్లి మురళి ,కేతపల్లి కాశి, షేక్ షాకీర్. షేక్ అర్మాన్ మాలిక్ ,ఎడవల్లి సంతోష్, నల్లగంతుల నాగరాజు , పెరిక నాగరాజు, ఆకారపు నరేష్, చేగొండి రవియాదవ్, బొజ్జ చిన్న, కొండేటి వెంకటయ్య, ఖమ్మంపాటి శంకర్, బుర్రిమొగలయ్య, కొత్తప్రసాద్ ,తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి ఆధ్వరంలోనూతనకమిటీలు

ప్రజా గొంతుక ప్రతినిధి, డిండి :



తెలంగాణ మాదిగ సంఘాల మహా కూటమి ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణ కేంద్రంలో బంజారా భవన్ లో మాదిగ సంఘాల మహా కూటమి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి చైర్మన్ పోకల కిరణ్ కుమార్ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై వివిధ మండలాల నాయకులతో చర్చించి మండల కమిటీలు వేశారు వివిధ మండలాలకు మండల అధ్యక్షులుగా ఉపాధ్యక్షులుగా సోషల్ మీడియా ఇన్చార్జిలుగా నియమించి వారికి నియామక పత్రాలు అందజేశారు.డిండి మండల అధ్యక్షులుగా వంకేశ్వరం వెంకటయ్య ఉపాధ్యక్షులుగా కాంపల్లి హుస్సేన్ సోషల్ మీడియా ఇన్చార్జిగా వంకేశ్వరం రాజేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ధర్మపురం శ్రీనివాస్, జిల్లా ఇంచార్జ్ లు పొట్టేపాకు మురళీకృష్ణ, గోసంగి శ్రీను, కొత్తపల్లి సైదులు, పోకల రవి, ఉదయ్, నియోజకవర్గ అధ్యక్షులు నగేష్,రాంప్రసాద్, ఉద్యోగ సంఘాల అధ్యక్షులు ఆశయ, బుషిపాక వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కా.న్ అర్,కా.జెసిఎస్ ల అమరత్వం విద్యార్థి ఉద్యమలకు స్ఫూర్తిదాయకం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లానవంబర్ 5 నుండి 11 వరకు విద్యార్థి అమరవీరుల సంస్మరణ సభల సందర్భంగా ఇల్లందు మండలం చీకటిగండ్ల అడవి ఇల్లందు – కొత్తగూడెం ప్రధాన రహదారి ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో తాత్కాలిక స్థూపం నిర్మించి బిగిపిడికిలి జెండాను ఎగురవేసి విద్యార్థి అమరవీరులకు విప్లవ జోహార్లు అర్పించడం జరిగింది. తాత్కాలిక స్థూపం వద్ద బిగి పిడికిలి జెండాను జిల్లా అధ్యక్షురాలు కా..కుర్సం సింధు ఎగురవేయగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ సాంబ అమరుల చిత్ర పటనికి పూల మాల వేసి నివాళి అర్పించి మాట్లాడారు ఉస్మానియా అరుణతార కా.. జార్జిరెడ్డి ని మతోన్మాదులు ఉస్మానియా యూనివర్సిటీలో హత్య చేసిన అనంతరం



ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాన్ని ఉస్మానియా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి కా..జంపాల చంద్రశేఖర ప్రసాద్ రాష్ట్రవ్యాప్తంగా నిర్మితం చేసి ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నిర్మాత గా నిలిచారు.నాడు విప్లవ విద్యార్థి ఉద్యమం, వివిధ ప్రజా ఉద్యమలు ఉధృతం అవుతున్నా సమయంలో దేశంలో నాటి ప్రధాని ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ ని విదించిన సమయంలో 1974 నవంబర్ 5 నా విజయవాడ నగరంలో సిపిఐ (ఎం–ఎల్) నాయకుడు, ఉపాధ్యాయ ఏం.ఎల్.సి కా..నీలం రామచంద్రయ్య తో పాటు కా..జంపాల చంద్రశేఖర ప్రసాద్ లను అరెస్టు చేసి ఇల్లందు మండలం నాటి చీకటి గండ్ల అడవి అయినా ఇదే ప్రాంతంలో హత్య చేసారు. వీరే కాకుండా నాయకుడు కా.శ్రీపాద శ్రీహరి మరియు ఇతర విప్లవ విద్యార్థి సంఘ నాయకులు అమరులు అయ్యారు. ఎమర్జెన్సీ కాలా అనంతరం కూడా విద్యార్థి ఉద్యమంలో అనేకమంది విద్యార్థి రత్నాలు అమరులయ్యారు.

# రైతులపై రేవంత్ రెడ్డి సర్కార్ కపట ప్రేమ

## కొనుగోలు కేంద్రాల్లో దళారులు వద్దు కొనుగోళ్లు...

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం



ధాన్యం కొనుగోలు కాక, రైతులు ఇబ్బంది పడుతున్నారని రైతులపై రేవంత్ రెడ్డి సర్కార్ కపట ప్రేమ చూపెడుతుందని బిఆర్ఎస్ పార్టీ మాజీ జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు ఈర్రి రమణ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు బోడిగం చంద్రరెడ్డి తో కలిసి ప్రెస్ మీట్,నీర్వహించారు.ఇప్పటికి సుమారు 60 శాతం దాన్యం ప్రవేట్ వ్యక్తుల చేతిలోకి వెళ్ళింది అని,నిన్ననే ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం 15 రోజుల ముందు పెట్టి అధికారులని హెచ్చరిస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదని, దీనిబట్టి కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల పట్ల ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుందని అన్నారు.ఇప్పటికీ పంట పెట్టుబడి రైతు భరోసా ఇవ్వకపోగా కష్టపడి పండించిన పంటను వెయ్యి రూపాయల నష్టానికి దళారులకు అమ్ముతున్న పరిస్థితి ఏర్పడిందని చెప్పారు,రైతు రుణమాఫీ ఏ బ్యాంకుకు వెళ్లి చేసిన కూడా 30%- 40%మాత్రమేఅయిందని,ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకొని ఎంతోకొంతరైతులనుఆదుకోవాలని అన్నారు.ఈ ప్రభుత్వ కాలం లో అన్ని రకాల ప్రజలు ఇబ్బందులు పడి రోడ్లమీదకి వస్తున్నారాని,బచ్చన్నపేట కాంగ్రెస్ నాయకులను నేను హెచ్చరిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాల వద్దకు వెళ్లి ఫోటోలకు ఫోజులు ఇచ్చి వచ్చారు కానీ ఇంతవరకు ఎంత ధాన్యం కొనుగోలు అయింది, రైతులు పడుతున్న ఇబ్బందుల గురించి తెలుసుకోలేకపోతున్నారు ఇది సిగ్గు చేటు అని అన్నారు.రాబోయే కాలంలో మీరు ఇలానే పనిచేస్తే ప్రజల నుండి మీకు గుణపాఠం తప్పదని అన్నారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, ఈదులకంటి ప్రతాప్ రెడ్డి , సిద్ధిరాం రెడ్డి, బాల్ రెడ్డి, షబ్బీర్ ,నరేందర్ పాల్గొన్నారు.

# మానవత దృక్పథంతో ఆర్థిక సహాయలు....



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, తమ్మడపల్లిగ్రామానికి చెందిన మోత్కూరి పర్షయ్య తన అల్లుడు చనిపోయి ఆర్థిక ఇబ్బందులకు ఎదుర్కొంటున్న అని తెలిసి జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి, మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆదేశాల మేరకు తమ్మడపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి శ్రీనివాసరెడ్డి ఆద్వర్యంలో పరామర్శించి మనోధైర్యాన్ని నింపారు అనంతరం 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. గత మూడు



రోజులక్రితం అనారోగ్యం కారణంగా సర్జరీ అయిన మండల ఎస్టి సెల్ సభ్యుడు మానుపాతి రమేష్ ను పరామర్శించి5000 ఆర్థిక సహాయం అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలోదొమ్మత శ్రీను, మూల రాజిరెడ్డి,పయ్యావుల రాజు,గోలకొండ నాగరాజు, కాంసని బుచ్చిరెడ్డి,మొత్కూరి మల్లయ్య,సానికరాజు,గొలకొండరాజయ,పద్మ మంజుల,పిల్లి సువర్ణ,డొమ్మత చందు,పత్తి ప్రభాకర్,పయ్యావుల శ్రీను,మేడిచెలమే సత్తయ్య,దొమ్మాట సిద్దులు, కుడుదుల విజయ్,డొమ్మాట నర్సయ్య,మోతుకూరి యాదగిరి,కంసాని మధుసూదన్ రెడ్డి కూడుదుల సిద్దయ్య కడప కిష్టయ్య,మేకల రమేష్,కుడిదుల ఎల్లయ్య,దొమ్మట శ్రీను మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పోరాటానికి సిపిఎం పార్టీ సిద్ధం...

## సీపీఎం బచ్చన్నపేట మండల మహాసభలో జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండల కేంద్రంలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను నెలకొల్పి స్థానిక యువకులకు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం రోజున సిపిఎం పార్టీ బచ్చన్నపేట మండల 7వ మహాసభ పోచన్నపేట గ్రామంలో జరిగింది. మహాసభ ప్రారంభానికి ముందు పార్టీ పథకాన్ని జిల్లా కార్యదర్శి ఆవిష్కరించి మహాసభలను ప్రారంభించారు అనంతరం ఏర్పాటు చేసిన సభకు మండల కమిటీ సభ్యులు తాడూరి వెంకటవ్వ, రావుల రవీందర్ రెడ్డి మిన్నలాపురం ఎల్లయ్య లు అధ్యక్ష వర్గంగా వ్యవహరించగా ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి కనకా రెడ్డి హాజరై మాట్లాడుతూ బచ్చన్నపేట మండలం దక్కన్ పీఠభూమికి అతి దగ్గరగా ఎత్తైన ప్రాంతంగా ఉన్నదని ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటిపోయి రైతుల పంటలు నష్టపోతున్నారని బచ్చన్నపేట ప్రాంతంలో రిజర్వాయర్లు ఏర్పాటు చేసి చెరువులు కుంటలు నింపాలని వారు డిమాండ్ చేశారు. అలాగే బచ్చన్నపేట ప్రాంతంలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను జ్యూస్ మిల్లులు కాటన్ మిల్లులు వరి పంటకు సంబంధించిన పరిశ్రమలను ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడం వలన పై చదువుల కోసం జనగామ ఆలేరు లాంటి ప్రాంతాలకు వెళ్లాలంటే వెళ్లలేక కూలి పనులలో వెళ్లాల్సి వస్తుందన్నారు. బచ్చన్నపేట మండలంలోని చిన్న రాంచర్ల గ్రామ రెవెన్యూ శివారులో గల 174 సర్వే నెంబర్ లో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ పట్టాలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మండలంలో ఉన్న అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు పెన్షన్లు ఇళ్ల స్థలాలు ఎస్సీ బీసీ కార్పొరేషన్ మళ్లీ రుణాల సాధన కోసం రాబోవు కాలంలో బచ్చన్న పేట మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలని సీపీఎం పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల శేఖర్ మండల ఇంచార్జ్ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, మండల కారదర్శి బెల్లంకొండ వెంకటేష్ మండల కమిటీ సభ్యులు బైరగొని బలరాంలు బండకింది బల్ నారాయణ, పర్వతం నర్సింహులు, అన్నెబోయిన రాజు,తాడెం రాములు,ఎడబోయిన రవీందర్ రెడ్డి,ఇంజ ఎల్లయ్య,సిద్ధులు,మల్లయ్య,జనార్ధన్, నర్సిహ్మ స్వామి,కావ్య, మురళి,మని,రాజవ్వ,లక్ష్మీ కల్పన,ఈదమ్మ,రాణి,తదితరులు పాల్గొన్నారు.

# బహుజన్ సమాజ్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షుడిగా గంధ మల్ల భాస్కర్



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బహుజన్ సమాజ్ పార్టీ జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ జేరిపోతుల మల్లేశం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బి.ఎస్.పి పార్టీ జనగామ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహిచారు. ఈ సందర్భంగా బచ్చన్నపేట మండల అధ్యక్షుడిగా గంధ మల్ల భాస్కర్, ఉపాధ్యక్షుడు మల్యాల రమేష్ , ప్రధాన కార్యదర్శిగా అనంద్ , కార్యదర్శులుగా గంధ మల్ల చందు,నవీన్ లను ఎన్నుకోవడం జరిగింది.ఈ సమావేశంలో ఈ క్రింది అంశాలపై చర్చించారు .నవంబర్ 15న జరిగే రాజకీయ శిక్షణ తరగతులకు ప్రతి అసెంబ్లీకి 40మందిని తీసుకురావలి అనిఅసెంబ్లీలోని సెక్టార్,మండల నూతన కమిటీల నిర్మాణం పూర్తి చెయ్యాలని.పార్టీ సభ్యత్వం అందరూ తీసుకునే విధంగా చూడాలి అని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని స్థానాలలో పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు. రాష్ట్ర నాయకుడు నిర్మల రత్నం,జనగామ నియోజకవర్గ అధ్యక్షుడు చిలుముల అర్జున్, జనగామ జిల్లా ఇంచార్జ్ బసవగల సిద్దయ్య,అన్ని మండలాల నాయకులు పాల్గొన్నారు

